News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :299 | ఖమ్మం | బుధవారం డిసెంబర్ 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 83 పేజీలతో తెలంగాణ విజన్ డాక్యుమెంట్- 2047

## క్యూర్, ప్యూర్,రేర్ జోన్లుగా తెలంగాణ



- విజన్ డాక్యుమెంట్ ప్రపంచానికే ఆదర్శం - జాతీయ, అంతర్జాతీయ ఆర్థికవేత్తల అభిప్రాయం
- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అసాధ్యమేమీ కాదని వ్యాఖ్య
- తెలంగాణ రైజింగ్-2047 సమిట్‌లో దార్శనిక పత్రాన్ని విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 83 పేజీల డాక్యుమెంట్‌లో మహిళలు, రైతులు, యువత, పిల్లల సంక్షేమం, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యం



తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యాన్ని చేరుకోవడమే కాకుండా, అబి వృద్ధి నమూనాలో ప్రపంచానికే ఆదర్శం గా నిలిచే అవకాశం ఉందని పలువురు జాతీయ, అంతర్జాతీయ ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. ప్రపం చం కూడా తెలంగాణ నమూనాను అనుసరించాల్సి వస్తుందన్నారు. "సీఎం చెప్పినట్లుగా తెలంగాణ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు, అన్‌బీటబుల్‌గా ఉం టుంది. ప్రజల భాగస్వామ్యంతో ప్రజల తో కలిసి రాసిన విజన్ డాక్యుమెంట్ కలగా మిగలకుండా వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉంది. వచ్చే దశాబ్దం నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకోవడం సాధ్యమా అని అనిపించినా.. తెలంగాణ ప్రభుత్వం నడుస్తున్న మార్గం

వివరాలు 2లో..



# రూ. 5.75 లక్షల కోట్లు


- రెండో రోజు రూ.1,77,500 కోట్లకు ఎంవోయూలు
- రూ.70 వేల కోట్లతో ఇన్‌ఫ్రాకీ డీసీ పార్క్స్ ఒప్పందం
- రూ.9 వేల కోట్లతో ముందుకొచ్చిన జేసీకే ఇన్‌ఫ్రా
- పర్యాటక రంగంలో రూ.7,045 కోట్లు
- సమిట్‌లో వెల్లువెత్తిన పెట్టుబడులు

తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రూ. 5,75,000 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎంవోయూలు కుదిరాయి. మొదటి రోజు సదస్సులో రూ. 3,97,500 కోట్లకు ఒప్పందాలు కుదరగా.. రెండోరోజు మంగళవారం రూ. 1,77,500 కోట్లకు ప్రభుత్వంతో వివిధ కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇన్‌ఫ్రాకీ డీసీ పార్క్స్ ఏకంగా రూ. 70 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకుంది. 150 ఎకరాల్లో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన ఏఐ రెడీ డేటా పార్క్ ఏర్పాటు చేస్తుంది. అలాగే రూ. 9 వేల కోట్లతో జేసీకే ఇన్‌ఫ్రా ముందుకు వచ్చింది. డేటా సెంటర్స్ సదుపాయాలను విస్తరించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల 2,000 మందికి ఉద్యోగాలు వస్తాయి. తెలంగాణ పర్యాటక రంగంలో మంగళవారం ఏకంగా రూ. 7,045 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. ప్రత్యక్షంగా 10వేల మందికి, పరోక్షంగా 30వేల మందికి ఉపాధి లభించనుంది. ఇవి కాకుండా.. ప్రధానంగా ఐటీ, విద్యుత్, క్రీడలు, పర్యాటకం, అటవీ తదితర శాఖల్లోనూ పెట్టుబడులకు కంపెనీలు ఆసక్తి చూపాయి. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి చెందాలనే సంకల్పంతో.. నిర్వహించిన రెండు రోజుల గ్లోబల్ సదస్సులో

వివరాలు 2లో..

# తెలంగాణ వైపు చూసేలా నా వంతు కృషి చేస్తాను

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ముగింపు వేడుకలో చిరంజీవి ప్రసంగం
- వినోద రంగం విషయంలో ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసేలా కృషి చేస్తానని వెల్లడి
- ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సినిమా రంగం సద్వినియోగం చేసుకోవాలని సూచన
- హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిలిమ్ హబ్‌గా చేయాలని రేవంత్ రెడ్డి రెండేళ్ల క్రితం చెప్పారని వ్యాఖ్య



వినోద రంగం విషయంలో ప్రపంచ దేశాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా తనవం తు కృషి చేస్తానని ప్రముఖ సినీ నటుడు చిరంజీవి అన్నారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సినీ రంగం సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. హైదరాబాద్

వివరాలు 2లో..

# ఇండిగో విమాన సర్వీసుల్లో 10 శాతం కోత విధించిన కేంద్రం

- పైలట్ల కొరతతో ఇండిగో విమానాల భారీ రద్దు
- 10 శాతం సర్వీసులు తగ్గించాలని కేంద్రం ఆదేశం
- ఇండిగో అంతర్గత తప్పిదాలే కారణమన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ప్రయాణికుల రీఫండ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన



దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగోపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. తీవ్రమైన పైలట్ల కొరత, కొత్త ఫ్లైట్ డ్యూటీ నిబంధనల కారణంగా ఆ సంస్థ భారీగా విమానాలను రద్దు చేస్తున్న నేపథ్యంలో..

వివరాలు 2లో..

# ఇండియాపై మరో బాంబ్ పేల్చేందుకు సిద్ధమైన ట్రంప్..

## భారత బియ్యంపై భారీగా సుంకాలు..!



వాషింగ్టన్: ఇండియాపై ఇప్పటికే 50 శాతం అదనపు వాణిజ్య సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చేందుకు సిద్ధమ య్యారు. భారత బియ్యం ఎగుమతులపై భారీగా సుంకాలు విధిస్తామని ఆయన సంకేతాలిచ్చారు. సోమవారం (డిసెంబర్ 8) వైట్‌హౌస్?లో అమెరికన్ రైస్ రైతులతో ట్రంప్ సమావేశమయ్యారు. భారతదేశం, వియత్నాం, థాయిలాండ్ చైనా వంటి దేశాల నుంచి అమెరికా చేసుకుంటున్న బియ్యం దిగుమతులతో తాము తీవ్రంగా

వివరాలు 2లో..

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్.. 3 వేల డ్రోన్లతో గిన్నిస్ రికార్డ్



హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకలో ఏర్పాటు చేసిన భారీ డ్రోన్ షో ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలు వివరించే థీమ్‌లతో డ్రోన్ షో ఏర్పాటు చేశారు. గిన్నిస్ రికార్డు సాధించేలా 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గతంలో అబుదాబిలో 2,131 డ్రోన్ల ప్రదర్శనకు గిన్నిస్‌బుక్ రికార్డు వరించింది. తాజాగా దానిని అధిగమించేలా 3 వేల డ్రోన్లతో తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డికి ధ్రువపత్రాన్ని అందజేశారు. ముగింపు వేడుకల సందర్భంగా బాణసంచా వెలుగుల్లో గ్లోబల్ సమిట్ ప్రాంగణం కాంతులీనింది.







# పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడవ్వాలి

- మౌలిక సమీకరణంలో మార్పు రావాలి
- 'ఈజ్ ఆఫ్ ఇన్నోవేటింగ్' వైపు పయనించాలి
- చర్చాగోష్ఠిలో ఉపముఖ్యమంత్రి భట్టి




కాగితంపై అంకెలు రాసుకోవడం సులువేనని, కానీ వాస్తవం లో 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే 'మౌలిక సమీకరణం' మారాల్సి ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కేవలం భవనాలు, రోడ్లు నిర్మిస్తే సరిపోదని, పెట్టుబడులకు ఆవిష్కరణలు (ఇన్నోవేషన్స్) తోడైతేనే ఉత్పాదకత పెరుగుతుందన్నారు. గ్లోబల్ సమిట్‌లో మంగళవారం 'తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 2047- ఉత్పాదకత, మూలధనం పెట్టుబడులు' అనే అంశంపై నిర్వహించిన

వివరాలు 2లో..

# భారత్‌లో మైక్రోసాఫ్ట్ అత్యంత భారీ పెట్టుబడి...

- భారత్‌లో రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్రకటించిన మైక్రోసాఫ్ట్
- ప్రధాని మోదీతో భేటీ అనంతరం సీఈఓ సత్య నాదెళ్ల వెల్లడి
- ఆసియాలోనే ఇదే అతిపెద్ద పెట్టుబడి అని ప్రకటన
- ఏఐ మౌలిక వసతులు, నైపుణ్యాల అభివృద్ధికి ఈ నిధులు



ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రో సాఫ్ట్ భారత్‌లో అత్యంత భారీ పెట్టుబడికి సిద్ధమైంది. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాన్ని బలోపేతం చేసేందుకు ఏకంగా రూ. 1.5 లక్షల కోట్లు (17.5 బిలియన్ డాలర్లు) పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద

వివరాలు 2లో..

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

- పౌరసత్వానికి ముందే ఓటర్ల జాబితాలో సోనియా పేరు చేరిందంటూ పిటిషన్
- సోనియా గాంధీ, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసిన ప్రత్యేక కోర్టు
- కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై విచారణ
- ఫోర్జరీ పత్రాలతో పేరు చేర్చారని పిటిషనర్ ఆరోపణ



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే, అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేరిందన్న ఆరోపణలపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంపై సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు

వివరాలు 2లో..

# రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారు..

## ఆర్ ఎస్ ఎస్ పై రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్..




రాజ్యాంగ వ్యవస్థలపై బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ దాడి చేస్తుందన్నారు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. లోక్ సభలో SIR పై మాట్లాడిన రాహుల్ గాంధీ..ఎన్నికల సంఘాన్ని బీజేపీ , RSS గుప్పిట్లోపెట్టుకున్నాయని ఆరోపించారు. ఆర్ ఎస్ ఎస్ అన్ని వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తోందని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని

వివరాలు 2లో..

# రూ. 5.75 లక్షల కోట్లు

- మొదటి పేజి తరువాయి

పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా లక్ష్యం విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్లోబల్ సదస్సు ప్రాంగణంలో పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మంగళవారం సమావేశమయ్యారు. తాజ్ జీవీకే మేనేజింగ్ డైరెక్టర్ శాలిని భూపాల్, అనలాగ్ ఏఐ ప్రతినిధులు, డ్రీమ్ వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్, సెంబ్ కార్ప్(సింగపూర్), టీసీసీఐ(తైవాన్ గ్రూప్), ఐఐఎఫ్ఏ, అట్మాస్ఫియర్ కోర్ ఇండియా, శ్రీ హవీషా హాస్పిటాలిటీ, సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోలిన్ గ్రూప్, మల్టీవర్స్, కారవాన్, కేఈఐ గ్రూప్స్, క్రిస్టల్ లగూన్స్(యూఎస్ఏ), గ్రీన్ పాంథర్స్ ప్రాపర్టీస్ ప్రతినిధులు, గోద్రెజ్ జెర్సీ గ్రూప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ పిరోజ్‌షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి తదితరులు సీఎంతో సమావేశమయ్యారు. తమ సంస్థల విస్తరణపై మాట్లాడారు. మిల్క్, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబర్చారు. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభించాలని భావిస్తున్నట్లు కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంలో తెలియజేశారు.

**పలు ఎంవోయూలు ఇలా...**

ఏజీపీ గ్రూప్.. రాష్ట్రంలో 125 ఎకరాల్లో ఒక గిగావాట్ హైపర్ స్కేల్ డీసీ క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. ఇక్కడే బెస్(బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం) సదుపాయాన్ని అభివృద్ధి చేస్తుంది. రూ.6,750 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

బయలాజికల్ ఈ లిమిటెడ్.. సీడీఎంవో(కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్) యూనిట్ ఏర్పాటు చేయడానికి రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఇంతకుముందు ప్రకటించిన రూ.500 కోట్ల పెట్టుబడికి ఇది అదనం. దీనికి గ్రీన్ ఫార్మా సిటీలో ప్రభుత్వం 150 ఎకరాల స్థలం కేటాయిస్తుంది. దీని ద్వారా 3,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బి హోల్డింగ్స్ ఇండియా... రూ.3,000 కోట్లు.**

ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా.. మూడు దశల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడి పెట్టి.. 1,600 మందికి ఉద్యోగాలు కల్పించనుంది.

ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్... అత్యాధునిక ఆహార, వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. దీంతో పాటు అల్యూలోజ్, గ్లైకెన్ బేస్డ్ ఇంగ్రేడియంట్స్, స్లో రిలీజ్ కార్బోహైడ్రేట్స్ వంటివాటిని ఉత్పత్తి చేసే యూనిట్‌ను స్థాపిస్తుంది. రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 100 ఎకరాల భూమి కేటాయిస్తుంది. వచ్చే రెండేళ్లలో తమ ప్రాజెక్టుల ద్వారా 800 కొత్త ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది.

**అరబిందో ఫార్మా..** రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ఈ నిధులతో సంక్లిష్టమైన జనరిక్ ఔషధాలు, ఇంజెక్టబుల్స్, బయో సిమిలర్ ఔషధాలను ఉత్పత్తి చేసే యూనిట్లను ఏర్పాటు చేస్తుంది. దీనివల్ల వచ్చే రెండు, మూడేళ్లలో 3,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**హెటిరో గ్రూప్..** రూ.1,800 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో ఫార్మా యూనిట్లను నెలకొల్పనుంది. దీనివల్ల 9,000 మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ సంస్థకు ప్రభుత్వం 100 ఎకరాలు కేటాయిస్తుంది.

రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్.. పలు ఆహార ఉత్పత్తుల తయారీ కోసం కొత్త యూనిట్‌ను స్థాపించనుంది. దీనికి ప్రభుత్వం 100 ఎకరాలు కేటాయిస్తుంది. రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టి.. 1,000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.

గ్రాన్యూల్స్ ఇండియా.. క్యాన్సర్ ఔషధాల ఉత్పత్తికి రూ.1,200 కోట్ల పెట్టుబడితో సీడీఎంవో(కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్) యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీనివల్ల సుమారు 3,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

వింటేజ్ కాఫీ అండ్ బెవరేజ్ లిమిటెడ్.. ఎగుమతుల కోసం 'ప్రీమియం ఫ్రీజ్ డ్రైడ్ ఇన్‌స్టెంట్ కాఫీ' ఉత్పత్తి చేసే యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. దీనిపై రూ.1,100 కోట్ల పెట్టుబడి పెడతారు. ఈ సంస్థకు 15 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. రెండేళ్లలో 1,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

**టీడబ్ల్యూఐ గ్రూప్.. రూ.1,100 కోట్లు.**

డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్.. రూ.1,000 కోట్లు.

సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. రూ.1,000 కోట్లు.

భారత్ బయోటెక్.. రూ.1,000 కోట్ల పెట్టుబడితో సీఆర్‌డీఎంవో(కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్) యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీనివల్ల వచ్చే మూడు నుంచి నాలుగేళ్లలో 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్.. ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కార్యకలాపాల విస్తరణపై రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది.

**అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్(మాల్దీవులు).. రూ.800 కోట్లు.**

కేజేఎస్ ఇండియా సంస్థ.. రూ.650 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ఈ సంస్థకు ప్రభుత్వం 44 ఎకరాల భూమి కేటాయించింది. ఆహార పానీయాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. దీని ద్వారా రెండేళ్లలో 1,551 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్.. పార్టనర్‌షిప్ ఫర్ ఐఐఎఫ్ఏ ఉత్సవ్ అండ్ ఏథెన్స్ ఈవెంట్స్.. రూ.550-600 కోట్లు.

మహీంద్రా అండ్ మహీంద్రా.. రూ.500 కోట్లు పెట్టుబడితో జహీరాబాద్‌లోని యూనిట్‌ను విస్తరిస్తుంది. ఇక్కడ కొత్తగా ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు తయారు చేస్తారు.

**పోలిన్ గ్రూప్(టర్కీ).. రూ.300 కోట్లు**

ఫ్లూయిడ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్(స్పెయిన్).. రూ.300 కోట్లు.

శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రా.. రూ.300 కోట్లు.

కేఈఐ గ్రూప్ అండ్ అసోసియేట్స్(కామినేని గ్రూప్).. రూ.200 కోట్లు

జీవ శాస్త్ర విభాగానికి చెందిన బయోవరం కంపెనీ.. రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. బయోవరం ఫార్మా గ్రూప్ ఛైర్మన్ వరప్రసాద్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమై.. ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(టిష్యూ ఇంజినీరింగ్, బయో మెటీరియల్స్, రీజనరేటివ్ మెడిసిన్, కణ జన్యు చికిత్స)' ఏర్పాటు చేసి.. 200 మందికి ప్రత్యక్షంగా, 500 మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. గోద్రెజ్ గ్రూప్.. పాడి పరిశ్రమ విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం 40 ఎకరాల భూమి కేటాయించింది. ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే రెండేళ్లలో 300 ఉద్యోగాలు కల్పించనున్నట్లు గోద్రెజ్ గ్రూప్ వెల్లడించింది.

**రిథిర గ్రూప్.. రూ.120 కోట్లు**

సలామ్ నమస్తే దోశ హట్(ఆస్ట్రేలియా) అండ్ వైజాగ్ రిక్రియేషన్.. రూ.25 కోట్లు.

అక్విలాన్ నెక్సస్ లిమిటెడ్.. రిటైల్, ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల కోసం 50 మెగా వాట్ల డేటా సెంటర్‌ను నెలకొల్పనుంది.

పర్ప్యూ గ్రూప్.. జీసీసీ, 50 మెగావాట్ల ఏఐ డ్రైవిన్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీనివల్ల 3,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. దీనికి ప్రభుత్వం 10 ఎకరాలు కేటాయిస్తుంది.

జ్యూరిక్ ఇన్సూరెన్స్(జీసీసీ).. భారత్‌లో తొలి జీసీసీ కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేళ్లలో దశలవారీగా విస్తరించనుంది.

కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(జీసీసీ).

మ్యాగ్జిమస్(యూఎస్).. గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ ఆపరేషన్స్ హబ్ హైదరాబాద్‌లో ఏర్పాటు.

అనలాగ్ ఏఐ(అలెక్స్ కిప్‌మాన్).. హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన- ప్రొటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు.

సుమధుర గ్రూప్.. కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదనలు.

టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ.

# 83 పేజీలతో తెలంగాణ విజన్ డాక్యుమెంట్- 2047

- మొదటి పేజి తరువాయి

చూస్తుంటే అసాధ్యమేమీ కాదనిపిస్తోంది" అని చెప్పారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో ప్రభుత్వం రెండ్రోజుల పాటు నిర్వహించిన గ్లోబల్ సమిట్ ముగింపు సందర్భంగా 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంతో పాటు వివిధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపు, రాష్ట్రమంతా సమతుల అభివృద్ధి తదితర లక్ష్యాలతో రూపొందించిన దార్శనిక పత్రాన్ని మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. 8, 9 తేదీల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమిట్ డ్రోన్ షోతో ముగిసింది. ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్ర, ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు, కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారు, ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రహ్మణ్యన్, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్‌బేరీ, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఆర్థికవేత్త మురళీధరన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీ నటుడు చిరంజీవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొనగా.. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, రిజర్వ్‌బ్యాంకు మాజీ గవర్నర్ రఘురాం రాజన్‌లు ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ప్రత్యక్షంగానూ, ఆన్‌లైన్‌లోనూ మాట్లాడిన ఆర్థికవేత్తలు.. పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా తదితరులు తెలంగాణ ప్రభుత్వ ప్రయాణాన్ని, భవిష్యత్తు అభివృద్ధి కోసం రూపొందించిన దార్శనిక పత్రాన్ని ప్రశంసించారు. తెలంగాణ ప్రజలకోసం వారితో కలిసి రూపొందించిన ఈ డాక్యుమెంట్ విజయవంతమవుతుందన్నారు. ప్రజల కేంద్రంగా వారికోసం ఇలా డాక్యుమెంట్ రూపొందించడం భారతదేశంలోనే కాదు..ప్రపంచంలో కూడా అరుదైన అంశమన్నారు. అవకాశాలకోసం ప్రజలు ఎదురుచూడకుండా వాళ్ల వద్దకే వచ్చేలా ఈ డాక్యుమెంట్ ఉందని ప్రశంసించారు. హైదరాబాద్ మాత్రమే కాకుండా, తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు కూడా అభివృద్ధిని తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో అసమానతలు, పేదరికం పోగొట్టి ప్రజలందరి సంక్షేమం లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని సీఎం పేర్కొన్నారు. ఈ సభలో అడోబ్ సిస్టమ్స్ సీఈఓ శంతను నారాయణ్, మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు పలు కంపెనీల ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వేర్వేరుగా సమావేశమై పెట్టుబడులకు సంబంధించిన ఎంఓయులు కుదుర్చుకున్నారు. సినీ ప్రముఖులు సమావేశమై చర్చించారు. కోర్..ప్యూర్..రేర్ లక్ష్యంగా త్రీ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ: రాబోయే రెండు దశాబ్దాల్లో సమగ్ర, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి త్రిముఖ వ్యూహంతో రూపుదిద్దుకొన్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకొంది. కోర్ అర్బన్ రీజియన్(కోర్), పెరి అర్బన్ రీజియన్(ప్యూర్), రూరల్ అగ్రి రీజియన్(రేర్) లక్ష్యంగా ఏయే రంగాల్లో ఏమి చేయాలో డాక్యుమెంట్ స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వ అధికారులు, ఇండియన్ బిజినెస్ స్కూలు ఆర్థికవేత్తలు కలిసి ఈ నివేదికను తయారు చేశారు. ఇందుకోసం ప్రజల నుంచి అభిప్రాయాలను కోరగా, నాలుగు లక్షల మంది నుంచి వచ్చిన వాటిని ఈ డాక్యుమెంట్ తయారీలో పరిగణనలోకి తీసుకొన్నారు. మూడు జోన్లుగా విభజించి రాష్ట్ర సమతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, పాలనలో పారదర్శకత, విధానపరమైన నిర్ణయాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం, డ్రైపోర్టు, బందర్ పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, రీజినల్ రింగ్ రోడ్డు, రింగ్ రైలు, బుల్లెట్ రైలు కారిడార్ల వంటి ప్రాజెక్టులు గేమ్ ఛేంజర్‌గా మారతాయని అభివర్ణించింది. డిజిటల్ గవర్నమెంట్, టీ-ఫైబర్, స్పీడ్ వంటి కార్యక్రమాలతో పాలనా సామర్థ్యాన్ని పెంచడం, ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన సంస్థలను ఆకర్షించడం, మహిళలు, రైతులు, యువతపై ప్రత్యేక దృష్టి, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, అందరికి సమాన అవకాశాలతో సుస్థిర సంక్షేమం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఇలా అనేక కార్యక్రమాలను ప్రాధాన్యతగా పేర్కొంది. మొత్తం 83 పేజీల డాక్యుమెంట్‌లో మహిళలు, రైతులు, యువత, పిల్లల సంక్షేమం, సామాజిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం, అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్యం, విద్య, నైపుణ్యం, జీవనోపాధి, ఆర్థిక సాధికారిత ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా పేర్కొంది. పర్యావరణం, సుస్థిరత, రివర్ కారిడార్ల అభివృద్ధి, పర్యాటకాభివృద్ధి తదితర అంశాల గురించి సమగ్రంగా విశ్లేషించింది.

# పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడవ్వాలి

- మొదటి పేజి తరువాయి

సదస్సులో భట్టి మాట్లాడుతూ .."తెలంగాణను 2047కల్లా 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థకు చేర్చాలంటే ప్రస్తుతమున్న స్థాయి నుంచి 22 ఏళ్లలో 16 రెట్లు పెరగాలి. గత రెండు దశాబ్దాల్లో దేశంలోని ఏ రాష్ట్రం కూడా ఆ స్థాయిలో వృద్ధి సాధించలేదు. గుజరాత్, కర్ణాటకలు గరిష్ఠంగా 12 రెట్లు పెరిగాయి. అందువల్ల 16 రెట్లు ఆర్థిక వృద్ధిని సాధించడం సాధారణ విషయం కాదు. ఆసియాలో మనం ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా మారాలంటే.. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'ఈజ్ ఆఫ్ ఇన్నోవేటింగ్' వైపు అడుగులు వేయాలి. ఏఐ, డీప్ టెక్ వంటి అత్యాధునిక సాంకేతికత కేవలం సైబరాబాద్‌కే పరిమితం కాకూడదు.. అది వరంగల్ నేత కార్మికులకు, నిజామాబాద్ రైతుల ఉత్పాదకతను పెంచే సాధారణ సమస్యలను పరిష్కరించేందుకూ ఉపయోగపడాలి. 'తెలంగాణ రైజింగ్ 2047' అనేది కేవలం ఒక పుస్తకం కాదు. అది రాష్ట్ర భవిష్యత్తుకు మేం చేసిన ప్రతిజ్ఞ వంటిది" అని చెప్పారు.

**ఇన్నోవేషన్ కనీస అవసరం: ప్రసన్న**

ఐఎస్‌బీ ఫ్యాకల్టీ ప్రసన్న మాట్లాడుతూ 'ఇన్నోవేషన్ లగ్జరీ కాదు. ఇప్పుడు కనీస అవసరం. పరిశోధన, ఇన్నోవేషన్‌తో కూడిన సుస్థిర అభివృద్ధి ప్రధానం. మనదేశంలో వ్యాపారేతర రంగాల్లో పనిచేసేవారి నైపుణ్యాలు చాలా అధికం. కానీ వారి వేతనాలు చాలా తక్కువ. వారి ఆదాయం పెంచితే ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. టూరిజం, కల్చర్ వంటి రంగాల్లో ఉద్యోగాలకు పీజీలు, డాక్టరేట్లు అవసరం లేదు.

**ఇక్కడ వర్సిటీల్లో పరిశోధనలు లేవు..**

పరశురాం మాట్లాడుతూ.. 'అమెరికాలో ప్రొఫెషనల్ ఉద్యోగం చేసి విద్యుత్ వాహనాల కంపెనీ స్థాపనకు తెలంగాణకు వచ్చాను.. నేను 2018లో ఈవీ తయారీ సంస్థను నెలకొల్పినప్పుడు ఇండియాలో విద్యుత్ వాహనాలకు పెద్దగా అవకాశం లేదు. ఇక్కడ యూనివర్సిటీలకు వెళ్తే కొత్త పరిశోధనల వివరాలు తెలుస్తాయనుకున్నాను. కానీ ఇక్కడ వర్సిటీల్లో పరిశోధనలు లేవు. అమెరికాలో వర్సిటీలే నిధులు సమీకరించి ఆవిష్కరణల కోసం పరిశోధనలు చేయిస్తాయి. ఇక్కడ చదువుకున్న ఇంజినీర్లు అనేక దేశాలకు వెళ్లి స్థిరపడుతున్నారు. వారి విజ్ఞానాన్ని ఇక్కడే ఉపయోగించుకుంటే ఆర్థిక వ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది.

# రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారు..

- మొదటి పేజి తరువాయి

RSS క్యాప్చర్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. CEC, CJI ఎంపికలోనూ పారదర్శకత లేదన్నారు రాహుల్ గాంధీ. రాహుల్ స్పీచ్ ను బీజేపీ ఎంపీలు అడ్డుకోగా.. ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు కూడా ప్రతిదాడికి దిగారు. ఓటర్ల లిస్టులో లక్షలాది నకిలీ ఓట్లు ఉన్నాయి. బీహార్ లో 1.20 లక్షల నకిలీ ఓట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. హర్యానా, బిహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లోనూ లక్షలాది నకిలీ ఓట్లు ఉన్నాయన్నారు.. SIR పేరుతో జరిగే అక్రమాలను ఆధారాలతో సహా నిరూపించాం..ఎన్నికల సంఘం మా ప్రశ్నలకు సమాధానం చెప్పడం లేదన్నారు రాహుల్ గాంధీ.

ఈవీఎంలలో డేటాను ఎందుకు మార్చుతున్నారన్న రాహుల్ గాంధీ.. ఓట్ చోరీ అనేది యాంటీ నేషనల్ ప్రక్రియ కాదా అని ప్రశ్నించారు. పోలింగ్ కేంద్రాల్లోని సీసీ ఫుటేజ్ ని ఇవ్వడానికి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ముగిసిన 45 రోజుల్లో డిలీట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల వ్యవస్థను ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారాయన.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

కూడా నోటీసులు పంపింది. వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా గాంధీకి భారత పౌరసత్వం లభించగా, అంతకుముందే 1980లో న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారని పిటిషనర్ ఆరోపించారు. ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సమర్పించడం వల్లే ఇది సాధ్యమైందని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. అయితే, ఈ పిటిషన్‌ను మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సెప్టెంబర్ 11న కొట్టివేసింది. కింది కోర్టు తీర్పును సవాలు చేస్తూ త్రిపాఠి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను 2026 జనవరి 6వ తేదీకి వాయిదా వేశారు. గతంలో మెజిస్ట్రేట్ కోర్టు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 329 ప్రకారం ఎన్నికల సంబంధిత అంశాలలో న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని పేర్కొంటూ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే, ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కాదని, ఫోర్జరీ వంటి క్రిమినల్ నేరానికి సంబంధించినదని పిటిషనర్ వాదిస్తున్నారు. ఈ అంశం గతంలో రాజకీయంగానూ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

# భారత్‌లో మైక్రోసాఫ్ట్ అత్యంత భారీ పెట్టుబడి...

- మొదటి పేజి తరువాయి

పెట్టుబడి ఇదేనని సత్య నాదెళ్ల తెలిపారు. రానున్న నాలుగేళ్లలో (2026-2029) ఈ నిధులను వెచ్చించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ పెట్టుబడి ద్వారా భారత్‌లో ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, సామర్థ్యాల పెంపునకు కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంపై సత్య నాదెళ్ల ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "భారత్ ఏఐ అవకాశాలపై ప్రధాని మోదీతో స్ఫూర్తిదాయకమైన చర్చ జరిగింది. దేశ ఆశయాలకు మద్దతుగా ఈ పెట్టుబడి పెడుతున్నాం" అని పేర్కొన్నారు. ఈ ప్రకటనపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "ఏఐ విషయంలో ప్రపంచం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోంది. సత్య నాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగింది. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడికి భారత్‌ను ఎంచుకోవడం సంతోషకరం" అని మోదీ తన పోస్ట్‌లో తెలిపారు. దేశ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏఐ శక్తిని సృజనాత్మకంగా వినియోగించుకుంటుందన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. ఇప్పటికే భారత్‌లో హైదరాబాద్, పుణే వంటి నగరాల్లో బలమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్ తాజా పెట్టుబడి... దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, స్టార్టప్‌లకు భారీ ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఇండియాపై మరో బాంబ్ పేల్చేందుకు సిద్ధమైన ట్రంప్..

- మొదటి పేజి తరువాయి

నష్టపోతున్నామని రైతులు ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా దేశాలు అమెరికాలో బియ్యాన్ని భారీగా డంప్ చేస్తున్నాయని రైతులు చెప్పారు. వెంటనే స్పందించిన ట్రంప్.. అమెరికాలో బియ్యం డంప్ చేయడానికి ఇండియాకు అనుమతి ఉందా..? బియ్యం ఎగుమతులపై భారత్‌కు ప్రత్యేక మినహాయింపు ఏమైనా ఉందా అని అధికారులను ప్రశ్నించారు. ఇండియాకు అలాంటి ప్రత్యేక అనుమతి ఏమి లేదని.. ఆ దేశంతో ట్రేడ్ డీల్‌కు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని అధికారులు సమాధానమిచ్చారు.

అలాంటప్పుడు ఇండియా తన బియ్యాన్ని అమెరికాలో డంప్ చేయడానికి అనుమతించకూడదని.. న్యూఢిల్లీపై అదనపు సుంకాలు విధించాలని ట్రంప్ సూచించారు. ఇక నుంచి భారత్ అమెరికాలో బియ్యం డంపింగ్ చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే.. కెనడా నుండి వచ్చే ఎరువులపైన భారీగా సుంకాలు విధిస్తామని ట్రంప్ తెలిపాడు. విదేశాల నుంచి దిగుమతులతో తీవ్ర నష్టాలను చవిచూస్తోన్న అమెరికన్ రైతులకు ఈ సందర్భంగా 12 బిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించారు ట్రంప్. కాగా, రెండో సారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియాపై సుంకాల మోత మోగిస్తున్నాడు ట్రంప్. 25 శాతం ప్రతీకార సుంకాలు, రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటోందన్న సాకుతో మరో 25 శాతం.. మొత్తం ఇండియాపై 50 శాతం ట్రేడ్ టారిఫ్స్ విధించాడు ట్రంప్. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు కీలక దశలో ఉన్న వేళ భారత బియ్యం దిగుమతులపై సుంకాలు విధిస్తామని ట్రంప్ సంకేతాలివ్వడం చర్చనీయాంశంగా మారింది.

# ఇండిగో విమాన సర్వీసుల్లో 10 శాతం కోత విధించిన కేంద్రం

- మొదటి పేజి తరువాయి

. ఇండిగో నడపగల విమానాల సంఖ్యపై 10 శాతం కోత విధిస్తూ కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఇండిగో కార్యకలాపాలను 5 శాతం తగ్గించాలని ఆదేశించగా, తాజాగా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ కోతను 10 శాతానికి పెంచింది. ఈ విషయంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. "ఇండిగో మొత్తం రూట్లను తగ్గించడం అవసరమని మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఇది సంస్థ కార్యకలాపాలను స్థిరీకరించడానికి, విమానాల రద్దును తగ్గించడానికి సహాయపడుతుంది. అందుకే 10 శాతం కోత విధించాం" అని వివరించారు. ఈ ఆదేశాలను పాటిస్తూనే, ఇండిగో తన అన్ని గమ్యస్థానాలకు యథావిధిగా సర్వీసులు నడుపుతుందని ఆయన తెలిపారు. ఛార్జీల పరిమితి, ప్రయాణికుల సౌకర్యాల విషయంలో ఎలాంటి మినహాయింపులు లేకుండా మంత్రిత్వ శాఖ ఆదేశాలను పాటించాలని ఇండిగోకు స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు. గత వారం రోజులుగా సిబ్బంది రోస్టర్లు, ఫ్లైట్ షెడ్యూళ్ల నిర్వహణలో ఇండిగో అంతర్గత తప్పిదాల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి పేర్కొన్నారు. దీనిపై విచారణ కొనసాగుతోందని, పరిస్థితిని సమీక్షించేందుకు ఇండిగో ఉన్నత యాజమాన్యంతో మరోసారి సమావేశమైనట్లు తెలిపారు. మంగళవారం కూడా ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను మంత్రిత్వ శాఖకు పిలిపించి వివరాలు అడిగినట్లు చెప్పారు. డిసెంబర్ 6 వరకు రద్దయిన విమానాలకు 100 శాతం రిఫండ్‌లు పూర్తి చేశామని సీఈఓ ధృవీకరించారని, మిగిలిన రిఫండ్‌లు, బ్యాగేజీ అప్పగింత ప్రక్రియను వేగవంతం చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దేశీయ విమానయాన మార్కెట్‌లో ఇండిగో 65 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, ఎయిర్ ఇండియా 27 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. నవంబర్ నెలలో ఇండిగో మొత్తం 951 విమానాలను రద్దు చేయడం గమనార్హం.

## తెలంగాణ వైపు చూసేలా నా వంతు కృషి చేస్తాను

- మొదటి పేజి తరువాయి

నగరాన్ని గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితమే చెప్పారని, ప్రస్తుతం ఈ సదస్సును చూసిన తర్వాత ఆయన అనుకున్నది సాధిస్తారనే నమ్మకం కలిగిందని చిరంజీవి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని చిత్ర పరిశ్రమలు హైదరాబాద్‌కు వచ్చేలా కృషి చేస్తామని ఆయన తనతో గతంలోనే చెప్పారని గుర్తుచేశారు. చెప్పిన కొద్ది రోజులకే ఎంతోమంది ప్రముఖులను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని ఆయన ముఖ్యమంత్రిని ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు తనను ఆహ్వానించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులను తన వద్దకు పంపించారని ఆయన వెల్లడించారు. అయితే, వారు తనను ఆహ్వానించడానికి అన్నపూర? స్టూడియోకి వచ్చిన సమయంలో తాను ఒక అమ్మాయితో డ్యాన్స్ చేస్తున్నానని, ఆ సమయంలో తనకు కొంచెం ఇబ్బందిగా అనిపించిందని ఆయన అన్నారు.

## ధర్మసాగర్ , కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాచర్ల జ్యోతి ఇంటింటా ప్రచారంనకు రత ప్రారంభోత్సవం కార్యక్రమం ప్రారంభించారు.




**సీకే న్యూస్ డిసెంబర్ 9 మంగళవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి** కమలాకర్ స్థానిక ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగ రథప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు ,వార్డు మెంబర్లు, కలసి ఇంటింటా వీధి ,వీధి ప్రచారము ఆర్భాటంగా ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాచర్ల జ్యోతి ఇంటింటికి వెళ్లి తమ గుర్తు బ్యాటు మీ ఇంటి ఇల్లాలు తో పాటు మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ నీ అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించి తన ప్రచారమును హెూరుగా సాగించినారు. మీ వీధికి కావలసిన సదుపాయాలు కరెంటు, మురికాలువ, వీధిలైట్లు వృద్ధులకు వికలాంగులకు, పింఛన్లు ఇప్పిస్తానని ఇట్టి హామీలు తప్పకుండా నెరవేస్తానని మోడల్ కాలనీ ప్రజలందరికీ హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ క్రీడలో గోల్డ్ మెడల్ సాధించిన దేవా అర్జున్ కు ఘన సన్మానం




**పలమనేరు నియోజకవర్గం, డిసెంబర్ 9, సీకే న్యూస్** 2025, నవంబర్ 28వ తారీకు, గోవాలో జరిగిన, బాడీ బిల్డింగ్ క్రీడలో, 700 మంది పాల్గొనగా.... పలమనేరుకు చెందిన దేవా అర్జున్ గోల్డ్ మెడల్ సాధించారు.

వివరాలు...

పలమనేర్ టౌన్, లింగాయతి వీధిలో కాపురం ఉంటున్న, పీ రేవతి, లేట్ హరిప్రసాద్ కుమారుడు దేవా అర్జున్.

గోల్డ్ మెడల్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని, పలమనేరు సామాజిక సేవా కార్యకర్త పి మధుమోహన్రావు, ఈరోజు, దేవా అర్జున్ ను, శాలువా, మెమెంటో, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది.

మధుమోహన్రావు మాట్లాడుతూ... చదువులో కానీ, క్రీడల్లో కానీ, పలమనేరుకు పేరు తెచ్చే ప్రతి ఒక్కరిని ఇదేవిధంగా సన్మానిస్తామని, ఈ సందర్భంగా తెలియజేశారు.

గోల్డ్ మెడలు సాధించిన దేవా అర్జున్ మాట్లాడుతూ... ఈ కెరీర్ ను, నేను ఎంచుకున్నప్పుడు, చాలా ఇబ్బందులు పడ్డానని, 30 కిలోల ఎక్కువ ఉన్న నా శరీర బరువును నిరంతర జిమ్ ప్రాక్టీస్తో తగ్గించి, బాడీ బిల్డింగ్ క్రీడలో రాణించానని ఈ సందర్భంగా తెలియజేశారు .

ఈ క్రీడలో నేను రాణిస్తానో లేదో అనే మీమాంసలో ఉన్నప్పుడు, మా అమ్మ ,అన్న సహకారం మరువలేనిదని, వారి ప్రోత్సాహంతోనే, ఈరోజు, ఈ ఘనతను సాధించానని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

నా ప్రతిభను గుర్తించి, ఇంటికి వచ్చి, నన్ను సత్కరించిన మధుమోహన్రావు అన్న గారి ఆప్యాయత మరువ లేనిదని, ఈ సందర్భంగా దేవా అర్జున్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ గోల్డ్ మెడలిస్ట్ దేవా అర్జున్, సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు, అబ్బాయి తాత, నానమ్మలు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాచర్ల జ్యోతి ఏలియా 12,13,14 వార్డులలో ఇంటింటా ప్రచారం



**సి కె న్యూస్ డిసెంబర్ 9 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచర్ల జ్యోతి 12 13 14 వార్డు సభ్యులందరితో మాట్లాడుతూ నేను ఈ ధర్మసాగర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచిగా పనిచేశాను ఐదు సంవత్సరములు ఆ కాలంలో ధర్మసాగర్ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాను.నేను ఈ గ్రామానికి సర్పంచి అయితే మన గ్రామానికి, వీధిలైట్లు, మరుగు దొడ్లు, మురికి కాల్వలు, వృద్ధుల పింఛన్లు ,వికలాంగుల పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వాటన్నిటికీ నేను పేద కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారందరికీ అండగా మీ కూతురుగా ఉంటానని ఆ పనులు చేసి పెడతానని మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందంజలో ఉంది మన నియోజకవర్గ స్టేషన్ఘన్పూర్ లో మన పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , ఎంపీ కావ్య నుండి ఎక్కువగా నిధులు మంజూరు చేసుకొని మన గ్రామానికి తీసుకొని వచ్చి అభివృద్ధి పరుస్తానని గత పది సంవత్సరములుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది, ఎటువంటి అభివృద్ధి పనులు జరగకుండా పెండింగ్ పనులు బాగా ఉన్నాయి, అటువంటి మిగిలినటువంటి పనులు అన్నింటిని పూర్తి చేసి మీ కుటుంబాలలో వెలుగు నింపుతానని మీ అమూల్యమైనటువంటి ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మిమ్మల్ని వేడుకుంటున్నాను అన్నారు.

# తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 09,**జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-157,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-24,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-590 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బ్యాట్ గుర్తు సర్పంచ్ అభ్యర్థి.

- మల్లం జ్యోతి శ్రీ శ్రీనివాస్ గౌడ్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ తొమ్మిది.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో గ్రామ సర్పంచి అభ్యర్థి మల్లం జ్యోతిశ్రీ శ్రీనివాస గౌడ్ ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అన్ని కాలనీలలో గ్రామ ప్రజలను ఓటర్లను కలుసుకున్నారు మీడియాతో మాట్లాడుతూ సర్పంచు చేసిన అనుభవము మా కుటుంబానికి ఉన్నదని ప్రజలకు అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధికి పాటుపడతానని



బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం జోరుగా నిర్వహించినారు.

## పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం ఆశీర్వదించండి



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 9 ఆత్మకూరు మండల పల్లెపహాడ్ గ్రామ లో

- సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు

సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గ్రామంలో గడపగడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు.మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి పని చేస్తా అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహిస్తున్న.

సర్పంచ్ అభ్యర్థి అన్న మేరీ శౌరి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 9.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెలువర్తి గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ పెద్దలు కార్యకర్తల టిఆర్ఎస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పసల అన్న మేరి శౌరి సర్పంచ్ గా పోటీ చేసినారు.

గతంలో సర్పంచిగా గ్రామ అభివృద్ధికి దాదాపు 5 కోట్ల రూపాయల వరకు ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి ద్వారా నిధులుతెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసినానని.

ప్రధానంగా రైతులకు ఒడ్లు పోసుకునే స్థలం లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని .

గెలిచిన వెంటనే వడ్ల కల్లాలు రైతులకు ఏర్పాటు చేపిస్తానని వాగ్దానం చేసినారు.



ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు గ్రామంలో చేయాలని అవి పూర్తిగా కంప్లీట్ చేస్తానని ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని.

గ్రామ అభివృద్ధి ఆగిపోకుండా చూడాలని ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరినారు.

## రింగు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కూరెళ్ల మమత రమేష్ ని గెలిపించండి



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూర్ (ఎం) ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామంలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కూరెళ్ల గ్రామం

- మన కూరెళ్ళ గ్రామ సేవకుడిగా ఆశీర్వదించండి
- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భారీ ర్యాలీ తో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి కూరెళ్ల మమత రమేష్ రింగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.వారు మాట్లాడుతూ అర్హులైన వారికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయని అన్నారు కూరెళ్ల మమత రమేష్ మాట్లాడుతూ రింగు గుర్తుపై ఓటేసి నన్ను గెలిపిస్తే రోడ్లు మౌలిక వసతులు గ్రామ అభివృద్ధి గ్రామ దేవతల పండుగలు నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం మరణించిన కుటుంబాలకు ఆర్థిక చేయూత అందజేస్తూ గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా అన్నారు.గ్రామ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**స్థానిక ఎన్నికల దృష్ట్యా మండల పరిధిలోని నాగులవంచగ్రామంలో

పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్రింద స్థాయి అధికారులకు పలు సూచనలు చేసినారు. కార్యక్రమంలో తాసిల్దార్ ,ఎంపీడీవో, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ,గ్రామ కార్యదర్శి, గ్రామ జిపిఓ లు పాల్గొన్నారు.




## వలిగొండ టౌన్ లో ప్రచారంలో దూసుకెళ్తున్న కత్తెర గుర్తు సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో టౌన్ లో అన్ని కాలనీలలో టిఆర్ఎస్ మండలం శాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్ ప్రచారం నిర్వహిస్తూ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వలిగొండ పట్టణం అనేక అభివృద్ధి కి నోచుకుందని గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేయలేదని ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే వలిగొండ టౌన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఈ విషయం ప్రజలు గమనించి ఓటు వేసి ఆశీర్వదించాలని.

ఓటర్లను కలుసుకుంటూ కత్తెర గుర్తు చూపిస్తూ ఐదవ వార్డులో ఆరవ వార్డులో ప్రచారం నిర్వహించినారు.

## నా పోరాటం గెలుపు కోసం కాదు మోదుబావిగూడెం అభివృద్ధి కోసం

- ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యండి
- సర్పంచ్ అభ్యర్థి కట్టేకోల శ్రీహరి




**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**మోదుబావిగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన కట్టేకోల శ్రీహరి గౌడ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఇల్లు లేనివారి ప్రతీ పేదవారికి ఇల్లు అందజేస్తా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులో తీసుకొస్తా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భావనలు నిర్మాణం చేస్తా బిటి రోడ్లు వేయిస్తాను వృద్ధులకు వికలాంగులకు పింఛన్ ఇపిస్తా గ్రామంలో పలు సమస్యలు పరిష్కరిస్తా. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామానికి ఉచితంగా మంచి నీళ్లు అందుస్తా

- సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ




**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ గడప గడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కత్తెర గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించండి గ్రామ ప్రజలకు ఉచితంగా మంచి నీళ్లు అందిస్తా కులసంఘాల భావనలు నిర్మిస్తా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా రోడ్లు మౌలిక వసతులు పండుగలు లైబ్రరీ ఏర్పాటు పాఠశాలలో వసతులు యువత కు వాలీబాల్ క్రికెట్ కిట్లు వంటి యువతకు ప్రోత్సహం అందిస్తామని కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అన్నారు.అలాగే పోటీచేసే వార్డు సభ్యులను కూడ గెలిపించాలని వారు కోరారు.

# దళిత జర్నలిస్టు ఫోరం 11వ ఆవిరావే దినోత్సవ వేడుకలు

- సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దళిత జర్నలిస్టుల ఫోరం
- రత్న కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న దళిత నాయకురాలు రత్నకుమారి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 09:** దళిత జర్నలిస్టుల ఫోరం (డీజే ఎఫ్) 11వ ఆవిరావే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకురాలు రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా నిలిచే ఏకైక వ ృత్తి జర్నలిజం అని ప్రజాస్వామ్య పరిరక్షణలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని ఆమె కొనియాడారు. ఈ సందరరేగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకులకు క ృతజ్ఞతలు తెలియజేసినారు. క్షేత్రస్థాయిలో దళిత విలేకరులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధన కోసం దళిత జర్నలిస్టుల ఫోరం స్థాపించిన రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ కి ఆమె ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. వారి దూరద ృష్టి వల్లే నేడు దళిత జర్నలిస్టులకు ఒక బలమైన వేదిక దొరికిందన్నారు. ప్రతి సంవత్సరం ఇటువంటి వేడుకలు నిర్వహిస్తూ ఈరోజు 11వ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం నన్ను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ సందరరేగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల హక్కుల కొరకు దళిత జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్ అన్నకు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేసిన రత్నకుమార్. ఈ సందరరేగా ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించిన దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులు. అనంతరం దళిత జర్నలిస్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ భూపేష్ నాగయ్య వినోద్ ఎలీలీషి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో తొలి విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయాలి.

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 09,**
జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలికానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.
కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నిర్వహించనున్న తొలి విడత ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది తమ విధులకు సంబంధిత కేంద్రాల్లో బుధవారం ఉదయం తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సమయానుసారంగా తరలించాలని అన్నారు. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రి తగినన్ని ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు.
పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరగనుండటంతో, ప్రజల్లో అవగాహన కల్పించేలా పంచాయతీ వాహనాల ద్వారా విస్త ృతంగా ప్రచారం చేయాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తుతో పాటు వీడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించేలా అమర్చాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహనతో పనిచేయాలని, వారు కలిగే సందేహాల నివ ృత్తికి తగిన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు.
పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు తరలించేందుకు అవసరమైన రవాణా వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్దేశించిన రూట్లలోనే తరలించాలన్నారు. పోలింగ్ రోజు నివేదికలు సమర్పించేందుకు ప్రత్యేక ఆపరేటర్‌ను నియమించి, వారికి తగిన శిక్షణ ఇచ్చి సమయానికి అన్ని నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, సంబరాలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన భోజనం, రవాణా వంటి సదుపాయాలు ఖచ్చితంగా కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బంది పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పెద్ద పంచాయతీలు అయిన భద్రాచలం, సారపాక ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మార్పు కోసం.. చిన్న మండవ భవిష్యత్తు కోసం - సి పి ఐ పార్టీ సర్పంచి అభ్యర్థి పర్చ రామయ్య

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** చిన్న మండవ గ్రామ సర్పంచ్ క్యాటగిరి జనరల్ వచ్చిన సందరరేలో , గ్రామ పంచాయతీ ఎన్నికలలో పర్చ రామయ్య సి పి ఐ పార్టీ నుండి బరిలోకి దిగారు. ఈ సందరరే లో ఆయన ఊరిలో రావలసిన మార్పు కోసం, ఊరంతా ఒక్కటై నిలబడాల్సిన అవసరం ఉందని తెలిపారు ఊరి భవిష్యత్తు కోసం, అందరి కోసం ఇక పై చిన్న మండవలోనే ఉండటం జరుగుతుంది అని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలని వివరంగా పరిశీలిస్తాను అని అన్నారు అందులో ఇసుక అనుమతులు సక్రమంగా జరిగేలా చూడటం, కూలీలకు ఎటువంటి నష్టం జరగకుండా ప్రభుత్వం అనుమతించిన మేరకు అనుమతించటం,
అక్రమ వసూళ్ళని ఆపుతూ, కూపన్లు మరియు గ్రామా కట్టుబడులకు ఉచిత తోలకానికి అనుమతించబడుతుంది అని అన్నారు. ఒకవేళ మొత్తం 'యేరు'కు ప్రభుత్వం కాంట్రాక్టు ఇస్తే, రూల్స్ ప్రకారం నడుచుకోవడం జరుగుతుంది అని షఫీ తో (లేక ఇంకెవరితోకాని) లాలూచి పడి అక్రమ వసూళ్లకు పాలుపడటం జరగదు అని తెలిపారు .ప్రతి ఇంటికి నీటి సరఫరా,మిగిలిపోయిన వీధులకి సీసీ రోడ్లకు సాంక్షన్ చేయించి రోడ్లు వేయడం జరుగుతుంది అని తెలిపారు
మిగిలిపోయిన 'పొలాలకు పోయే' రోడ్లని కూడా సాంక్షన్ చేయించడం జరుగుతుందనీ
అలుగు వాగు రోడ్, చొప్పకట్ల పాలెం రోడ్ సాంక్షన్ చేయించడం బడి-భవిష్యత్తు
జిల్లా పరిష్యత్ హై స్కూల్లో వసతులు మెరుగు పరిచి ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకురావడం, దోమలు పరిశుభ్రత దోమల నివారణకు, రోజు విడిచి రోజు



మందు కొట్టించడం,పారిశుధ్యం పనులు , కాలువలలో చెత్త తీయించడం, తదుపరి కార్యక్రమాలు చేపట్టి ఊరి వాళ్ళ ఆరోగ్యం కాపాడడం ,%బాజ% కాలనీలో డ్రైనేజీ కాలువలు నిర్మించడం ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ప్రహరీ గోడ నిర్మాణంకి కూడా, నిధులు సాంక్షన్ చేయించడం,
ఇళ్లు లేని వారికి ఇళ్లు సాంక్షన్ చేయించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసి, తప్పక అధికంగా గ్రామానికి ఇళ్లు సాంక్షన్ అయ్యేటట్టు క ృషి చేయటం కష్టంలో వున్న గ్రామం ఒక నీతిబద్ధమైన, న్యాయబద్ధమైన మరియు ప్రజలకు అనుకూలమైన పరిపాలనను కోరుకుంటోంది అని తెలిపారు %గ్లాసూ% పాఠశాలకు స్వంత భూమి 3 ఎకరాలు దానం చేసిన ఆయనపై ఇంతకు మునుపు 2006 లో ప్రజలు చూపించిన నమ్మకాన్ని గుర్తుచేశారు. గ్రామాన్ని ఖమ్మం నుంచి ఢిల్లీ రాష్ట్రపతి అవార్డు దాకా తీసుకెళ్లింది అని తెలియజేశారు ప్రైమరీ స్కూల్ కి భవనాలు నిర్మించేలా చేసిందనీ,అంగన్వాడీ భవనం నిర్మించేలా చేసిందనీ,ఇంటింటికి నల్లాల కనెక్షన్ ఇచ్చి మంచి నీటి కొరతను తీర్చిందనీ ,లిఫ్ట్ ఇరిగేషన్ శాంక్షన్ చేయించి పంట పొలాలకు నీళ్లు అందించి, ఊరిని సస్యశ్యామలంగా మార్చేలా చేసిందనీ గ్రామంలో ఇళ్లు లేని వారికి సుమారు 164 ఇళ్లు సాంక్షన్ చేయించేలా చేసిందనీ
అలాంటి మంచి రోజుల కోసం, అవసరమైన మార్పు కోసం, ఊరిలో రావాల్సిన క్రమశిక్షణ కోసం, సక్రమంగా సాగాల్సిన ఊరి స్థితి గతుల కోసం, ప్రజలు ఆలోచించి వారి అమూల్యమైన ఓటును 'ఉంగరం' గుర్తుకు వెయ్యాలని వెయ్యాలని కోరారు .

# మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 09,**గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.
మంగళవారం మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేయాలన్నారు. ఈనెల 11న ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతం నివేదికను టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రీసైడింగ్ అధికారులకు రిటర్నింగ్, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ లు, ఇతర సిబ్బంది సహకరించాలన్నారు. మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు సంబంధించి ఓటర్లకు సకాలంలో పోలింగ్ స్లిప్స్ అందజేయాలన్నారు. మరో రెండు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేలో కొన్ని గ్రీన్ పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసేందుకు క ృషి చేయాలని సూచించారు.
ఐడిఓసి కార్యాలయం వీడియో కానారేన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,
జిల్లాలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్, భద్రాచలం, పినపాక, చర్ల, కరకుగూడెం మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి.
ఎన్నికల నిర్వహణ కోసం 1,428 పోలింగ్ స్టేషన్లు, 1,713 మంది పోలింగ్ అధికారులు, 2,295 మంది సిబ్బంది నియమించారని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్



కేంద్రాలను గుర్తించి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఐడిఓసి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు.
ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తిచేసి, అవసరమైన అన్ని సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు తెలిపారు. భద్రాచలం%--%సారపాక వంటి ప్రధాన పంచాయతీల్లో బ్యాలెట్ బాక్సుల రవాణా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు లెక్కింపును ప్రారంభించి సాయంత్రంలోపు ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.
ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, డిపిఓ సుధీర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహిస్తున్న. ఈసం ప్రవంతి

**బి ఆర్ ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి ఈ సం ప్రవంతి**



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథీరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం పరిధిలోని అనంతారంగ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఈసం ప్రవంతి గుర్తు ఉంగరం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామపంచాయతీ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి ఈసం ప్రవంతి కోరారు
ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు గ్రామంలో చేయాలని అవి పూర్తిగా కంప్లీట్ చేస్తానని ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని.
గ్రామ అభివ ృద్ధి ఆగిపోకుండా చూడాలని ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించి అలాగే వార్డ్ మెంబర్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వార్డు మెంబర్ని అందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈసంప్రవంతి కోరినారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహిస్తున్న. ధారావత్ కైక



**కాంగ్రెస్ పార్టీ బొజ్జ తండా సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ కైక**

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథీరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం పరిధిలోని బొజ్జ తండా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ కైక గుర్తు ఉంగరం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామపంచాయతీ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి ధరావత్ కైక కోరారు
ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు గ్రామంలో చేయాలని అవి పూర్తిగా కంప్లీట్ చేస్తానని ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని.
గ్రామ అభివ ృద్ధి ఆగిపోకుండా చూడాలని ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించి అలాగే వార్డ్ మెంబర్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వార్డు మెంబర్ని అందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ధారావత్ కైక కోరినారు.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహిస్తున్న. ప్రియాంక అప్పనాయక్

**కాంగ్రెస్ పార్టీసర్పంచ్ అభ్యర్థి గుగులోతు ప్రియాంక అప్పు నాయక్**



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథీరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం పరిధిలోని బేతాళ పాడు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు ప్రియాంక అప్పు నాయక్ గుర్తు ఉంగరం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామపంచాయతీ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి గుగులోతు ప్రియాంక అప్పు నాయక్ కోరారు
ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు గ్రామంలో చేయాలని అవి పూర్తిగా కంప్లీట్ చేస్తానని ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని.
గ్రామ అభివ ృద్ధి ఆగిపోకుండా చూడాలని ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించి అలాగే వార్డ్ మెంబర్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వార్డు మిమ్మల్ని అందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అజ్మీర ప్రియాంకకోరినారు.

# స్టేజ్ 2 అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి



**డిసెంబర్ 09, (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు, స్థానిక ఎన్నికల సందరరేగా స్టేజ్ టు అధికారులకు శిక్షణ నిర్వహించిన చేగుంట ఎంపీడీవో చిన్న రెడ్డి, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మండలంలో రెండో విడత ఎన్నికల ఉన్నందున తమకు కేటాయించిన గ్రామాలలో సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి మండల పరిధిలోని మైనంపల్లి ఫంక్షన్ హాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, మండల అధికారులు ప్రధానోపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ,లు తదితరులు పాల్గొన్నారు

# పక్క చూపులు చూస్తున్న రాజమోహనరెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 9,**
వైయస్ జగన్మోహన్ రెడ్డిలోఒక రకమైన మైనస్ ఉంది. ఆయనతో లాంగ్ జర్నీ చేసే నేతలు చాలా తక్కువ. పార్టీ ఆవిర్భావం నుంచి చూస్తే ఇది అర్థమవుతుంది. చివరకు సొంత కుటుంబ సభ్యులు సైతం ఆయనకు దూరమయ్యారు. చెల్లెలు షర్మిల రాజకీయ ప్రత్యర్థిగా మారిపోయారు. తల్లి విజయమ్మ సైతం కుమార్తెకి అండగా నిలుస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబం సైతం అడ్డగోలుగా చీలిపోయింది. అయితే ఇది జగన్మోహన్ రెడ్డి మైనస్ అనాలో.. లేకుంటే వ్యవహార శైలి వల్ల అనాలో తెలియడం లేదు. జగన్మోహన్ రెడ్డి వెంట నడిచే నాయకులు స్థిరంగా ఉండలేకపోతున్నారు. ఆయనతో జర్నీ చేసిన నేతలంతా ఒక్కొక్కరు ఆయన చేయి దాటి వెళ్ళిపోతున్నారు. తాజాగా మరో దిగ్గజనేత ఒక్కరు ఆయనకు దూరమవుతారని ప్రచారం సాగుతోంది. ఆ నేత వ్యవహార శైలి కూడా అలానే ఉంది. జగన్ చర్యలతో విసిగిపోయిన ఆ నేత ఇక పార్టీలో ఉండడం దండగ అన్న రీతికి వచ్చారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.జగన్ పార్టీ పెట్టిన కొత్తలో చాలామంది నమ్మకమైన నేతలు ఆయన చుట్టూ ఉండేవారు. విజయసాయి రెడ్డి అయితే సర్వం ఆయనే అన్నట్టు వ్యవహరించేవారు. తెలంగాణకు చెందిన కొండా సురేఖ దంపతులు. గోనె ప్రకాశరావు వంటి నేతలు ఎప్పుడో పార్టీకి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు వద్దనుకుని వచ్చిన ఉమారెడ్డి వెంకటేశ్వర్లు సైతం సైడ్ అయిపోయారు. మంత్రి పదవి వదులుకొని జగన్ వెంట నడిచిన బాలినేని సైతం దూరమయ్యారు. ఇలా చెప్పుకుంటే పోతే జగన్మోహన్ రెడ్డి వెంట నడిచిన పదిమంది నేతల్లో ఎనిమిది మంది ఇప్పుడు ఆయన వెంట లేరు. ఎప్పటికప్పుడు తనతో నడిచే నేతలను మార్చుకుంటూ వెళ్తున్నారు జగన్. అదే ఇప్పుడు ఆయనకు మైనస్.తాజాగా నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని ప్రచారం సాగుతోంది. కొద్ది రోజుల కిందటే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డికి వాస్తవాలు చెప్పడం లేదని.. ఆయన చుట్టూ కోటరీ ఉందన్నట్టు అర్థం వచ్చేలా మాట్లాడారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి నుంచి ఎంత మాత్రం మార్పు రాలేదట. కనీసం రాజమోహన్ రెడ్డి అలా ఎందుకు మాట్లాడారో కూడా తెలుసుకోలేదట. అందుకే రాజమోహన్ రెడ్డి జగన్ వైఖరి తెలుసుకొనుక పార్టీలో ఉండడం అంత శ్రేయస్కరం కాదని నిర్ణయానికి వచ్చారట. త్వరలో ఆయన సంచలన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఆయన పార్టీకి గుడ్ బై చెప్తే మాత్రం జగన్మోహన్ రెడ్డికి వ్యక్తిగతంగా లోటు. ఎందుకంటే మేకపాటి కుటుంబానికి మంచి చరిత్ర ఉంది. ఆపై జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై వీర విధేయత ఉంటూ వచ్చింది. అటువంటి కుటుంబాన్ని వదులుకుంటే మాత్రం ఆయనకు నష్టమే.మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. 1985లో ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారు. నెల్లూరు, ఒంగోలు, నరసరావుపేట పార్లమెంట్ స్థానాల నుంచి ఎంపీగా గెలిచారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పుడు అండగా నిలబడ్డారు. ఆయన కుమారుడు గౌతమ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో జగన్ తన క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే ఆయన అకాల మరణంతో మరో కుమారుడు విక్రమ్ రెడ్డికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో మాత్రం మేకపాటి కుటుంబం ఓడిపోయింది. అయితే వైసీపీ ఓటమి తర్వాత జగన్మోహన్ రెడ్డి గుణపాఠాలు నేర్చుకోలేదు అనేది మేకపాటి రాజమోహన్ రెడ్డి బాధ. అందుకే ఆయన బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. కనీసం జగన్మోహన్ రెడ్డి వాటిపై ఆరా తీయలేదు. అంటే రాజమోహన్ రెడ్డి కామెంట్స్ జగన్మోహన్ రెడ్డికి నచ్చలేదన్నమాట. దాని పర్యవసానాలు భవిష్యత్తులో ఉంటాయని రాజమోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆయన పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

# కడపలో పవర్ గేమ్...

పోటాపోటీ ఫైట్‌తో.. కడప గడపలో పొలిటికల్ రచ్చ కాకరేపుతోంది. ఒకరి మీద మరొకరు పైచేయి సాధించేందుకు..ఎవ్వరూ తగ్గడం లేదు. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవడం లేదు. ఈ నేపథ్యంలో కడప మేయర్ ఎన్నిక రాజకీయ వేడిని రాజేస్తోంది. కొన్నాళ్లుగా కడప కార్పొరేషన్ గొడవ ఎంతకూ కొలిక్కి రావడం లేదు.ఒకవైపు మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం వేసిన అనర్హతపై రచ్చ నడుస్తూనే ఉంది. మరోవైపు ఆయన హైకోర్టులో న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. 9న కోర్టు విచారణ ఉండగా..ఒక్క రోజు గ్యాప్‌లోనే 11వ తారీఖున కౌన్సిల్ మీటింగ్‌కు షెడ్యూల్ ఫిక్స్ అయింది. కార్పొరేటర్లందరూ తప్పకుండా హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ ఇన్విటేషన్ పంపడం చర్చనీయాంశంగా మారింది. మేయర్‌పై అనర్హత వేటును కోర్టు కొట్టి పారేస్తుందా.? కౌన్సిల్ మీటింగ్ జరిగితే మరోసారి రసాభాసా జరుగుతుందా అనేది ఉత్కంఠ రేపుతోంది. కడప మేయర్‌గా సురేష్‌బాబు మొన్నటివరకు పదవిలో ఉన్నారు. ఆయనపై అవినీతి ఆరోపణలు..సొంత కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం వంటి అలిగేషన్స్‌తో..టీడీపీ పట్టుబట్టి సురేష్‌బాబును పదవి నుంచి తొలగించింది. తన మీద తీసుకున్న చర్యలను సవాల్ చేస్తూ..అకారణంగా మేయర్ సీటు నుంచి తనను తొలగించారని సురేష్ బాబు న్యాయపోరాటం చేస్తున్నారు.ఇప్పటికే పలుసార్లు కోర్టు ఆదేశాలు ఇవ్వడం..టీడీపీ నేతలు, కూటమి ప్రభుత్వం దానిపై అప్పీల్‌కు వెళ్లడం కామన్ అయిపోయింది. 11వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని..ప్రతి కార్పొరేటర్ రావాలని కడప జేసీ ఇప్పటికే ఆహ్వానం పంపించారు. కడప నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో 11వ తేదీన ఉదయం 11 గంటలకు కొత్త మేయర్ ఎన్నిక జరగనుంది. జాయింట్ కలెక్టర్ కార్పొరేటర్లకు పంపిన ఆహ్వానంతో మున్సిపల్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.కడప కార్పొరేషన్‌లో 50 స్థానాలు ఉంటే..అందులో ఒకటి టీడీపీ, మరొకటి ఇండిపెండెంట్..48 స్థానాల్లో వైసీపీ గెలిచింది. ఇద్దరు కార్పొరేటర్లు చనిపోగా..కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. ఇప్పుడు కార్పొరేషన్‌లో వైసీపీ సంఖ్యా బలం 40కి చేరింది.మేయర్ ఎన్నిక అనివార్యమన్న ప్రచారం నేపథ్యంలో.. టీడీపీ ఇప్పటికే పోటీ చేయబోమని చెప్పింది. ఇక వైసీపీలోనే మేయర్ సీటు కోసం ఆశావహులు పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నారట. కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం..వచ్చే ఏడాది మార్చి 18న ముగియనుంది. అంటే ఎవరు మేయర్ అయినా..ఇంకో మూడు నెలలు మాత్రమే పదవిలో ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మేయర్ అయ్యేదెవరు.? వైసీపీ అధినేత ఆశీస్సులు ఎవరికి అనేది ఉత్కంఠ రేపుతోంది.మేయర్ ఎన్నికకు దూరంగా ఉంటామని టీడీపీ చెప్పినప్పటికీ..ఇంటర్నల్‌గా మేయర్ పీఠం కోసం పెద్ద ప్లానే వేస్తున్నారట తెలుగు తమ్ముళ్లు. కూటమి తరఫున టీడీపీ మేయర్ పీఠాన్ని సొంతం చేసుకోవాలంటే 26 మంది సభ్యుల బలం ఉండాలి. అయితే కడప చుట్టుపక్కల ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్‌అఫీషియో మెంబర్స్‌తో పాటు వైసీపీ నుంచి కొంతమంది కార్పొరేటర్ల సైకిల్ ఎక్కేందుకు రెడీగా ఉన్నారని టీడీపీ ధీమాగా ఉందట.కడప మేయర్ పదవిని వైసీపీకి దక్కకుండా చేయాలనేది టీడీపీ స్కెచ్ అంటున్నారు. మరోవైపు సురేష్ బాబు స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా కొనసాగుతున్నారు. అయితే తనను అకారణంగా పదవి నుంచి తొలగించారంటూ..మేయర్ ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టులో వేసిన పిటిషన్‌పై విచారణ జరగనుంది. కోర్టు ఇచ్చే తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై ఫుల్ క్లారిటీ రానుంది. కడప మేయర్ సీటుకు ఎన్నికలు జరిగితే మాత్రం తీవ్ర ఉత్కంఠకు తెరలేపే చాన్స్ అయితే ఉందంటున్నారు. చూడాలి మరి ఏం జరగబోతోందో.?

# బియ్యంపై అదనపు సుంకాలు



భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించేందుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి సంకేతాలు ఇచ్చారు. అమెరికన్ రైతులను కాపాడేందుకు గానూ భారత్, చైనా, థాయ్‌లాండ్‌ల నుంచి వస్తున్న చౌకైన డంపింగ్‌ను నియంత్రించడానికి టారిఫ్‌లు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 నుంచి ఢిల్లీలో ఇరు దేశాల మధ్య కీలక వాణిజ్య ఒప్పంద చర్చలు జరగనున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం వాణిజ్య సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మోసం చేస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులతో సమావేశంలో ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు జరగనున్న కొద్ది రోజుల ముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో ఉన్నట్లు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అమెరికా రైతులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం గురించి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి 'డంప్' చేస్తున్నాయని రైతులు వాదిస్తున్నారు. ఈ చౌక దిగుమతులు అమెరికా ఉత్పత్తిదారులను, దేశీయ ధరలను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల కోసం 12 బిలియన్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "వారు (ఇతర దేశాలు) మోసం చేస్తున్నారు. మేము సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చు" అని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్‌లో డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్, చైనా ప్రధానంగా ఉన్నాయని ఆరోపించారు. చైనా వస్తువులు ప్యూర్టోరికోలోకి కూడా వెళ్తున్నాయని.. దీనివల్ల దక్షిణాది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అధ్యక్షుడు విధించిన సుంకాలు బాగా పని చేస్తున్నాయని.. అయితే వాటిని రెట్టింపు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. దీనికి వారు అవునని చెప్పగా.. ట్రంప్ వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేశారు. ముఖ్యంగా అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ఆదేశించారు. ఈ జాబితాలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందు ఉన్నాయని.. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు

# బెంగాల్ లో మార్పు మొదలైనట్టేనా

**కోల్ కత్తా, డిసెంబర్ 9, :** మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఆ రాష్ట్రంలో జరిగిన మతపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రోజున భారీగా హిందువులు ఒక్కచోట చేరి.. మెగా భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది వస్తారని అంచనా వేయగా.. అంతకుమించి.. ఏకంగా 6.5 లక్షల మంది హిందువులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. సనాతన సంస్కృతి సంసద్ ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది.కోల్‌కతాలో గీతా పారాయణ కార్యక్రమానికి ఒక రోజు ముందు.. అంటే శనివారం రోజున ముర్షిదాబాద్‌లోని రెజినగర్‌లో జాతీయ రహదారి 12 పక్కన బాబ్రీ తరహా మసీదు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ మసీదు నిర్మాణం చేస్తానని ప్రకటించిన టీఎంసీ ఎమ్మెల్యే హుమాయున్ కబీర్‌ను.. మమతా బెనర్జీ.. పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయినప్పటికీ వెనక్కి తగ్గని హుమాయున్ కబీర్.. మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై హుమాయున్ కబీర్‌ను సస్పెండ్ చేశారు. 1992 డిసెంబర్ 6వ తేదీన ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేసిన వార్షికోత్సవం రోజునే ఈ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన జరగడంతో ఇది తీవ్ర రాజకీయ విమర్శలకు దారితీసింది. ఈ కార్యక్రమానికి సౌదీ అరేబియా నుంచి మత పెద్దలు హాజరయ్యారు. అంతేకాకుండా 40 వేల మందికి పైగా ప్రజలకు బిర్యానీతో విందు ఏర్పాటు చేశారుముర్షిదాబాద్ సంఘటన జరిగిన వెంటనే కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ గీతా పారాయణం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. 'పంచ లఖోం కొంఠే గీతా పాఠ్' (ఐదు లక్షల కంఠాలతో గీతా పారాయణం) అనే పేరుతో.. పశ్చిమ బెంగాల్ నలుమూలల నుంచి.. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు హాజరయ్యారు. నిర్వాహకుల అంచనా కంటే ఎక్కువ మంది దాదాపు 6.5 లక్షల మంది పాల్గొన్నారు.హిందువుల సామూహిక చైతన్యం ఫలితమేనని బీజేపీ నాయకుడు దిలీప్ ఘోష్ వెల్లడించారు. భగవద్గీత ప్రతి ఒక్కరినీ ఏకం చేయడానికి ఉత్తమ మాధ్యమమని పేర్కొన్నారు. బెంగాల్‌కు గీతా పారాయణం అవసరమని.. ఎందుకంటే హిందుత్వానికి ప్రమాదం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కార్తీక్ మహారాజ్ (ప్రదీప్తానంద మహారాజ్).. భగవద్గీత హిందువులందరినీ ఏకం చేసే అత్యంత పవిత్రమైన గ్రంథమని.. బెంగాల్‌ను రక్షించడానికి సన్యాసుల ఆశీస్సులు అవసరమని తెలిపారు.

## ఏపీలో ఏఎండీ అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

**ఏఎండీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వంశీతో మంత్రి లోకేష్ భేటీ**

ఏఎండీ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విభాగం) వంశీ బొప్పనతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ చంద్రబాబుగారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారవుతోంది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రానిక్స్ %ఀ% సెమీ కండక్టర్ పాలసీని ప్రకటించారు. ఏపీలోని ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో (శ్రీసిటీ, కొప్పర్తి,) ఏఎండీ ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, సప్లయ్ చెయిన్ లో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఏఎండీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వంశీ బొప్పన మాట్లాడుతూ... యూఎస్ వెలుపల ఏఎండీ అతి పెద్ద ఆర్ అండ్ హబ్ భారత్ లోనే నిర్వహిస్తున్నాం. బెంగుళూరు, హైదరాబాద్, ఢిల్లీ క్యాంపస్ లలో సిలికాన్ డిజైన్, సాఫ్ట్ వేర్, ఏఐ ఆవిష్కరణలకు ప్రాధాన్యత నిస్తున్నాం. అధునాతన చిప్ ఉత్పత్తి కోసం టిఎస్ఎంసి, గ్లోబల్ ఫౌండ్రీస్, ప్యాకేజింగ్ భాగస్వామ్యాలతో కలిసి పనిచేస్తున్నాం. ఏఐ ఆధారిత డేటా సెంటర్ ట్రాన్స్‌ఫర్మేషన్, అధిక పనితీరు గల కంప్యూటింగ్, నెక్స్ట్ జెన్ గేమింగ్ లో కీలకపాత్ర పోషిస్తున్నాం. భారతీయ టెక్ దిగ్గజాలు, స్టార్టప్ లు, ప్రభుత్వ విభాగాలతో కలిసి సూపర్ కంప్యూటింగ్, క్లౌడ్ అడాప్షన్ వంటి డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. (ఏఎండీ సంస్థ గత ఏడాది అధిక పనితీరుగల సిపియు, జిపియు, అడాప్టివ్ ఎస్ఓసిలు, డేటా సెంటర్ సొల్యూషన్స్ అమ్మకాల ద్వారా గత ఏడాది సుమారు $27 బిలియన్ల వార్షికాదాయం సాధించింది.)

## కొండగుడి పండగకు పోటెత్తిన భక్తులు

పాతపట్నం కొండగుడి పండగకు భక్తులు పొటెత్తారు.ఏటా జరిగే కొండగుడి పండగకు పలు ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటా రు.పాత పోస్టాఫీస్ వద్ద గల కొండ గుడి పై కొలువుదీరి కులమతాలతో సంబంధం లేకుండా భక్తులంతా కొలిచే తల్లి అమలోద్భవి విశాఖ పురి మేరిమాత.మేరీ మాత పుణ్యక్షేత్రం విశాఖపురికి ప్రత్యేక ఆభరణం. దీనినే కొండగుడిగా భక్తులు పిలుచుకుంటారు. మేరిమాత ఉత్సవం పురస్క రించుకొని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. వాయిస్ ... ఏటా డిసెంబరు 8వ తేదీ కొండపై ఉత్సవ సందడి కనువిందు చేస్తుంది. నవంబరు 29వ తేదీన ఇందుకు శ్రీకారం చుట్టి తొమ్మిది రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి రోజు అమలోద్భవి పండుగ ప్రత్యేకం. 155 ఏళ్ల చరిత్ర కలిగిన రోస్సిల్లై అమలోద్భవి మాత దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి విశ్వాసకులు క్యూ కడతారు. కులమతలాలకు అతీతంగా క్రైస్తవులు, హిందువులు, ముస్లింలు, ఇతర వర్గాలు మేరీమాత దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందుతారు. రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు తలనీలాలు, మొక్కుబడులు సమర్పించుకుంటారు.ఈ సారి కూడా అధిక సంఖ్యలో తరలిరావడంతో కొండగుడి వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## అమలోద్భవిమాత 72వ వార్షికోత్సవ మహోత్సవాలు

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం మహిపాలవారి వీధిలో కొలువై ఉన్న కేథలిక్ ఆరాధ్యదైవం అమలోద్భవిమాత పుణ్యక్షేత్రంలో 72వ వార్షికోత్సవ మహోత్సవాలు రెవరెండ్ ఫాదర్ బెల్లంకొండ ఇన్యాస సౌరయ్య ఆధ్వర్యంలో సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
నవదిన ప్రార్థనలు సమాప్తమయ్యాక, కాథలిక్ సంఘ విశ్వాసులు, జేసుసభ గురువులు, ఉపదేశకులు, సంఘపెద్దలు, సిస్టర్స్, యూత్ వింగ్, మరియదళ సభ్యులు కలిసి పట్టణంలో పవిత్ర జపమాల ఉచ్చరిస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు. ఫాదర్ బెల్లంకొండ సౌరి మాట్లాడుతూ అమలోద్భవిమాత మహోత్సవాలను ఈసారి ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించాం. 25 మంది విచారణ గురువులను ఆహ్వానించి, అమలాపురంలో కాథలిక్ మత విశ్వాసం విశిష్టత పెంచేలా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. పుణ్యక్షేత్ర అభివృద్ధి, రానున్న క్రిస్మస్ ం బాల యేసు జన్మదిన వేడుకలను కూడా ఇదే భక్తిశ్రద్ధతో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## కవిత ఫోటోను తొలగించిన బీఆర్ఎస్ నేతలు

కూకట్ పల్లి నియోజకవర్గంలో బి.ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్సీ కవిత పోస్టర్ ను తొలగించి వేశారు. సోమవారం నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు. పార్టీ నుండి విడిపోయి వేరే పార్టీ పెట్టిన కెసిఆర్ మీద ఉన్న అభిమానం మహిళని గౌరవంతోనే ఫోటోను ఉంచామని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు.

## కవిత హైదరాబాద్ ఎమ్మెల్యేలపై గౌరవం లేకుండా మాట్లాడుతుంది

**ఎమ్మెల్యే మాధవరం**

చరిత్ర హీనురాలు కవిత మా పై మాట్లాడే అర్హత లేదు..నీ చరిత్ర ఏంటి నీ బతుకు ఏంటి తమకు తెలుసని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అయన ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కోసం హైదరాబాద్ ఎమ్మెల్యేలు కలిసి నడిస్తే బీ.టీ బ్యాచ్ అని అందరిపై ఫైర్ అయ్యారు.. తాము అందరం తెలంగాణ కోసం పని చేశాం. మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచా. ఇలాంటి కుక్కలు చాలామంది ఇక్కడికి వచ్చి మొరిగి పోయారు..కేసీఆర్ పై అభిమానంతో మా ఎమ్మెల్యే లు మాట్లాడటం లేదని అన్నారు.నీ బండారం బయట పెడితే తెలుస్తుంది.. ఏ బంగారం షాపు వదలలేదు. నేను నీ వ్యక్తిగతం గురించి మాట్లాడితే తట్టుకోలేవు.. జాగ్రత్త నీ చిట్టా నా దగ్గర ఉంది ..పెద్ద ఆయన కోసం ఊరుకొంటున్న. మర్యాదగా చెపుతున్న జాగ్రత్త మాట్లాడాలి . పదేళ్ల పదవులు అనుభవించి ఇప్పుడు బిసి వాదం ఎత్తుకొన్నావు. కవిత ఉంటున్న ఇప్పటి ఇల్లు ప్రస్తుతం సీఎం రేవంత్ కి కూడా అంత పెద్ద ఇల్లు లేదు. ట్రక్ పార్కు గురించి ఏం తెలుసు.. కేపీహెచ్బీ లో స్వంత నిధులతో స్కూల్ మేము కడుతున్నాం..ఏం తెలుసు నీకని మండిపడ్డారు. ఇంకోసారి మా పార్టీ పై కానీ మా ఎమ్మెల్యేల పై కానీ మాట్లాడితే ఊరుకోను... హైదరాబాద్ ప్రజలను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. మేము ఉద్యమం చేశామని ఎప్పుడూ చెప్పుకోలేదని అన్నారు.



# పొద్దుపోయాక కూడా చిరుతిండ్లు... ఆరోగ్యానికి మంచిదేనా?

- రాత్రి 9 గంటల తర్వాత స్నాక్స్ తినడం ఆరోగ్యానికి హానికరం
- ఆరోగ్యకరమైనవి అయినా ప్రమాదమేనని నిపుణుల హెచ్చరిక
- పొట్ట చుట్టూ కొవ్వు, కొలెస్ట్రాల్ పెరిగే తీవ్ర ప్రమాదం
- శరీరంలోని బయోలాజికల్ క్లాక్ దెబ్బతినడమే అసలు కారణం
- తాజా అధ్యయనంలో వెల్లడి
- రాత్రి 8 గంటలలోపే తినడం మంచిదని నిపుణుల సలహా



రాత్రిపూట ఆలస్యంగా చిరుతిళ్లు తినే అలవాటు ఉందా? మీరు తినేవి ఆరోగ్యకరమైన స్నాక్స్ అయినప్పటికీ, అది మీ శరీరానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి 9 గంటల తర్వాత ఆహారం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజ్‌లో న్యూట్రిషనల్ సైన్సెస్ ప్రొఫెసర్‌గా, ప్రముఖ ఆరోగ్య సంస్థ 'జో' (%గ్గాజు%)లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న సారా బెర్రీ ఈ విషయంపై కీలక వివరాలు వెల్లడించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ, "దాదాపు 30 శాతం మంది రాత్రి 9 గంటల తర్వాత స్నాక్స్ తింటున్నారు. ఇది వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని మా అధ్యయనాల్లో తేలింది" అని వివరించారు. రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం మందగిస్తుంది. ఫలితంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, శరీరంలో వాపు (ఇన్‌ఫ్లమేషన్), రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని సారా బెర్రీ తెలిపారు. ఇవి దీర్ఘకాలంలో గుండె జబ్బులకు దారితీసే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఆహారం తీసుకునే సమయం మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాన్ని 'క్రోనో న్యూట్రిషన్' అంటారని సారా బెర్రీ పేర్కొన్నారు. "మన శరీరంలోని ప్రతి కణంలో ఓ అంతర్గత గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. ఈ గడియారాలు పగలు, రాత్రి చక్రంతో అనుసంధానమై పనిచేస్తాయి. మనం సరైన సమయంలో ఆహారం తీసుకోనప్పుడు ఈ జీవ గడియారం లయ దెబ్బతింటుంది. దీనివల్ల ఆహారం జీర్ణమయ్యే తీరు, జీవక్రియల ప్రక్రియ మారిపోయి అనారోగ్య సమస్యలు మొదలవుతాయి" అని ఆమె శాస్త్రీయ కారణాన్ని వివరించారు. అందువల్ల, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి సమస్యల బారిన పడకుండా ఉండాలంటే రాత్రి 9 గంటల తర్వాత ఎలాంటి స్నాక్స్ తీసుకోకపోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. వీలైతే, రాత్రి 8 గంటల లోపే చిరుతిళ్లు తినే అలవాటును ముగించడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని వారు సలహా ఇస్తున్నారు.

## గాలిలోని కొన్ని రకాల లోహాలతో ఆస్తమా తీవ్రతరం

- నికెల్, వనాడియం, సల్ఫేట్ కణాలతో ఆసుపత్రులకు బాధితులు
- కాలుష్య మిశ్రమం పెరిగితే పిల్లల్లో 10.6 శాతం ఆస్తమా కేసులు అధికం
- ఇంధన చమురు, బొగ్గు మండించడం వల్లే ఈ కాలుష్యం



## ఆస్తమా పెరగడానికి కారణాలివే... హార్వర్డ్ అధ్యయనంలో కీలక విషయాలు

వాయు కాలుష్యం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుం దని తెలిసినా, గాలిలోని కొన్ని ప్రత్యేక కణాలు ఆస్తమాను మరింత తీవ్రతరం చేసి, ఆసుపత్రి పాలు చేస్తున్నాయని ఒక కొత్త అధ్యయనం తేల్చిచెప్పింది. ముఖ్యంగా సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5లో ఉండే నికెల్, వనాడియం వంటి లోహాలు, సల్ఫేట్ కణాల వల్ల ఆస్తమా బాధితుల సంఖ్య పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయన వివరాలు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ రెస్పిరేటరీ అండ్ క్రిటికల్ కేర్ మెడిసిన్'లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధన ప్రకారం, గాలిలో ప్రమాదకర కాలుష్య కారకాల మిశ్రమం ప్రతి పది శాతం పెరిగినప్పుడు, ఆస్తమా కారణంగా ఆసుపత్రులలో చేరే పిల్లల సంఖ్య 10.6 శాతం పెరిగింది. అలాగే 19 నుంచి 64 ఏళ్ల వయసున్న పెద్దలలో ఈ పెరుగుదల 8 శాతంగా నమోదైంది. నికెల్, వనాడియం, సల్ఫేట్, నైట్రేట్, బ్రోమిన్, అమ్మోనియం వంటివి ఈ దుష్ప్రభావానికి ప్రధాన కారణాలని అధ్యయనం స్పష్టం చేసింది. ఈ విషయంపై హార్వర్డ్ టి. హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, అధ్యయన రచయిత జోయెల్ స్క్వార్ట్జ్ మాట్లాడుతూ, "ఆస్తమా కేసులను తగ్గించాలంటే, ఈ కాలుష్య కారకాల మూలాలను నియంత్రించాలి. ఇంధన నూనెలు, భవనాల్లో వాడే హెవీ ఆయిల్స్ మండించడం వల్ల నికెల్, వనాడియం గాలిలో కలుస్తాయి. బొగ్గును మండించడం ద్వారా సల్ఫేట్లు విడుదలవుతాయి. బొగ్గు ఆధారిత ప్లాంట్లలో స్క్రబ్బర్లు వాడటం లేదా ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగి ంచడం ద్వారా వీటిని అరికట్టవ చ్చు" అని వివరించారు .గతంలో జరిగిన చాలా అధ్యయనాలు కేవలం పీఎం 2.5 కాలుష్యం మొత్తాన్ని లేదా విడివిడి కణాలను మాత్రమే పరిశీలించాయి. కానీ ఈ కొత్త అధ్యయనంలో మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించి 4,69,005 ఆస్తమా కేసులను విశ్లేషించారు. వాతావరణ ఉష్ణోగ్రత, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, పీఎం 2.5లోని ఏయే కణాలు ఆస్తమాపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయో ప్రత్యేకంగా గుర్తించారు. తక్కువ సమయంలో ఈ కణాలు ఎలాంటి ప్రభావం చూపుతాయనే దానిపై మరింత లోతైన అధ్యయనం అవసరమని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

# పరిష్కార నైపుణ్యం ఉంటే.. కొలువుల కిరీటం



రంగం ఏదైనా 'సమస్య' అనివార్యం. తప్పించుకుంటారా? పరిష్కార కర్తగా మారతారా? మీరు స్పందించే తీరును బట్టే సమాజం, పనిచేసే సంస్థలు మిమ్మల్ని ఓ భిన్నమైన వ్యక్తిగా గుర్తిస్తాయి. సమస్యా పరిష్కార నైపుణ్యాలకు కార్పొరేట్ ప్రపంచంలో ఎంతో ప్రాధాన్యం ఉంది. సంస్థలన్నీ 'సులభంగా ఛేదించే' సామర్థ్యం ఉన్న వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నాయి. మీ జీవన గమనాన్ని అమాంతం మార్చేయగల గేమ్ ఛేంజర్ లాంటి ఈ నైపుణ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలో తెలుసా?నాస్కామ్-ఇన్‌డీడ్ ఫ్యూచర్ వర్క్ 2024 నివేదిక ప్రకారం.. 85 శాతం హెచ్ఆర్ లీడర్లు సమస్యా పరిష్కార నైపుణ్యాన్ని ఉద్యోగార్థులకు ఉండాల్సిన ప్రధాన నైపుణ్యంగా పేర్కొన్నారు. కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఎంత పెరిగినా.. తార్కిక విధానంలో సమస్యా పరిష్కార సామర్థ్యం ఉన్న వ్యక్తులకు డిమాండ్ ఏ మాత్రం తగ్గదని ఈ నివేదిక స్పష్టం చేసింది. ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచ పని సంస్కృతిలో దేన్నీ సమస్యగా భావించడం లేదు. కేవలం సవాళ్లుగానే పరిగణిస్తున్నారు. వాటిని సులభంగా ఛేదించే సామర్థ్యం ఉన్న వారి కోసం జల్లెడపడుతున్నారు. ఆ సమస్యలను అవకాశాలుగా మార్చుకుని, సత్తా చాటే వ్యక్తుల కోసం ఎదురుచూస్తున్నారు.

**పొందడం ఎలా?**

భిన్న పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ముందుచూపుతో గ్రహించాలి. వాటిని అర్థం చేసుకుని, తార్కికంగా ఆలోచించి, ఉత్తమ పరిష్కార మార్గాలు అన్వేషించాలి. సమర్థంగా వాటిని అమలు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. ఇది మీ తెలివితేటలకు సంబంధించిన నైపుణ్యం అనుకుంటే పొరబడినట్లే. సమస్యా పరిష్కారంలో.. తార్కిక ఆలోచన, నిర్ణయాలు తీసుకోవడం, సృజనాత్మకత, అందుబాటులో ఉన్న సమాచారాన్ని సమర్థంగా వినియోగించడం వంటి నైపుణ్యాలెన్నో భాగంగా ఉంటాయి. అంతేకాకుండా పెద్ద సమస్యను చిన్న భాగాలుగా విభజించి, ఒక్కొక్కటీ పరిష్కరించడం.. వంటి విభిన్న ప్రక్రియలు కలగలిపి ఉంటాయి. ఇంకా చెప్పాలంటే.. మీరు స్కూలు లేదా కాలేజీలో ఏదైనా లెక్కకు జవాబు రాస్తున్నప్పుడు దానిని స్టెప్ బై స్టెప్ చేస్తూ వెళ్తారు కదా! దీన్ని మీ పని వాతావరణంలో అనుకరించడమే. అనుకోని సమస్య ఎదురైనా సరళమైన, సరైన మార్గంలో పరిష్కరించుకుంటూ వెళ్లడమే.

**ఎందుకింత ప్రాధాన్యం?**

ఇటీవల అన్ని రంగాల్లోనూ ఆటోమేషన్, కృత్రిమ మేధ(ఏఐ) వినియోగం పెరిగింది. అయితే ఈ పరికరాలు/ఉపకరణాలు వాటికి నేర్పించిన, కోడింగ్ రాసిన విధంగా మాత్రమే పని చేయగలుగుతాయి. కొత్తగా ఉత్పన్నమయ్యే సమస్యలు, సంక్లిష్టమైన వాటిని అవి పరిష్కరించలేవు. వాటికి తప్పనిసరిగా మానవ నైపుణ్యమే కావాలి. అంతే కాకుండా వ్యాపార సరళి ఎప్పుడూ ఒకేలా ఉండదు. మార్కెట్లూ, వినియోగదారుల అవసరాలూ ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఆ సమయంలో తక్షణ ఆలోచన, విశ్లేషణ, వేగవంతమైన నిర్ణయం చాలా అవసరం. అందుకే సమస్యా పరిష్కార నైపుణ్యం ఉన్న వారి కోసం సంస్థలు వెతుకుతున్నాయి.

లింక్డ్ ఇన్ వర్క్ ప్లేస్ లెర్నింగ్ రిపోర్టు ప్రకారం ఉద్యోగులకు కావాల్సిన ప్రధాన ఐదు నైపుణ్యాలలో సమస్యా పరిష్కార సామర్థ్యం మొదటి స్థానంలో ఉంది.

మెకిన్సే గ్లోబల్ స్కిల్ షిఫ్ట్ 2025 ప్రకారం.. తార్కిక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలకు డిమాండ్ 2020తో పోల్చితే 29 శాతం పెరిగిందని అంచనా.

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ 2023 నివేదిక ప్రకారం.. విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత భవిష్యత్తులో అత్యంత అవసరమైన నైపుణ్యాలుగా ఉంటాయి. ఈ రెండూ సమస్యా పరిష్కారానికి మూలాధారాలు.

**ఇదీ విధానం**

సమస్యా పరిష్కారంలో వివిధ దశలుంటాయి. వాటిలో ప్రధానమైనవి..

సమస్యను గుర్తించడం
సమస్యను విశ్లేషించడం
పరిష్కార మార్గాలు అన్వేషించడం
అత్యుత్తమ పరిష్కార మార్గాన్ని ఎంపిక చేసుకోవడం
సమర్థంగా అమలు చేయడం
ఫలితాలను పరిశోధించడం

**ఈ లక్షణాలు అవసరం**

**ఓపిక కావాలి:** సమస్యను చూడగానే ఎలా తప్పించుకోవాలి అనే దానిపైనే మనసు పెడతారు. అలా కాకుండా పరిష్కారం కోసం ప్రయత్నించే ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలి. ఇది ఒక్క రోజులో సాధ్యమయ్యేది కాదు. ఓపికగా అభివృద్ధి చేసుకోవాల్సిన నైపుణ్యం.

సృజనాత్మక నిర్ణయాలు: మీరు ఎదుర్కొంటున్న సవాలును అభివృద్ధికి అవకాశంగా భావించండి. విభిన్నంగా ఆలోచించండి. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించండి. అడుగేసే ముందు ఆ మార్గంలో వెళ్తే ఎదురొచ్చే ఇతర కొత్త సమస్యల గురించి అవగాహనకు రండి. మీ నిర్ణయం వేగంగా, కచ్చితత్వంతో కూడినదై ఉండాలి. పరిష్కారాన్ని అంచెలంచెలుగా అమలు చేయండి. ఏది ఎంత వరకూ చేయాలో అంతే చేయగలిగేలా మీ నిర్ణయాలుండాలి.

నేర్చుకుంటూ ఉండాలి: మీరు పనిచేస్తున్న రంగంలో నిరంతరం ఆధునికీకరణపై దృష్టి పెట్టాలి. కొత్త సాంకేతికతలు, ఆలోచనా పరమైన పద్ధతులు నేర్చుకునే ప్రయత్నం చేయాలి. నేర్చుకునే తత్వం లోపిస్తే ఎదుగుదల నిలిచిపోతుంది. అందుకే నిత్య విద్యార్థిగా ఉండాలి.

పరిశోధన కీలకం: పని సంస్కృతిలో కొన్ని సార్లు క్లిష్టమైన సమస్యలూ ఎదురవుతుంటాయి. వాటి గురించి ఎప్పుడూ విని ఉండకపోవచ్చు. అలాంటి సమయాల్లో ఈ పరిశోధన మీకు ఉపకరిస్తుంది. మీ ఖాళీ సమయాల్లో అందుబాటులో ఉన్న వనరులను వినియోగించి సమాచారాన్ని క్రోడీకరించాలి. కొత్త మార్కెట్లు, వినియోగదారులు, పోటీదారులు, పరిశ్రమలో కొత్త సాంకేతికతలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవగాహన పెంచుకోవాలి. దీంతో పనిలో రాణించడంతో పాటూ, అందరిలో ప్రత్యేకంగా గుర్తింపు పొందుతారు.

బృందంలో భావవ్యక్తీకరణ: సమస్యను గుర్తించి, పరిష్కారాన్ని కనుగొన్న తర్వాత మీ బృందంతో చర్చించడం చాలా ముఖ్యం. అలాగే బృంద సభ్యులు చెప్పేదీ జాగ్రత్తగా వినాలి. వారి దృక్కోణం నుంచీ ఆలోచించడం నేర్చుకోవాలి. ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి.

**ఇలా చేయండి**

విద్యార్థులు 'ఎందుకు' అని ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలి. ఏదైనా సంఘటన, సమస్య ఏర్పడినప్పుడు దాని వెనుక కారణం ఏమై ఉంటుందో అన్వేషించాలి. ఇది మీ విశ్లేషణాత్మక శక్తిని మెరుగుపరుస్తుంది.

మెదడుకు వ్యాయామం అవసరం. మీ ఖాళీ సమయాల్లో సుడోకు, చెస్, అక్షరాల పజిల్స్ వంటివి ఆడుతుండాలి.

మీ కాలేజీల్లో ఏదైనా ఈవెంట్ నిర్వహించడం, ఒక చిన్న వెబ్‌సైట్ తయారు చేయడం లేదా మీ కాలనీలో ఏదైనా ఒక సామాజిక సమస్యకు పరిష్కారం కోసం ప్రయత్నించడం చేస్తుండాలి. అవి మీరు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునేలా చేస్తాయి.

విజేతల గురించి చదవండి. ఏదైనా ఒక సంస్థకు ఎదురైన పెద్ద సమస్య ఎలా పరిష్కారమైంది, అందుకు ఉపయోగించిన టూల్స్, బృందంలో ఎలాంటి చర్చలు జరిగేవి.. లాంటివీ తెలుసుకోవాలి.

# 2025 రివ్యూ: టాప్-10 సీక్వెల్స్ అదీ సంగతి



2025 ముగింపులో ఉంది.. 31 డిసెంబర్ మిడ్ నైట్ సెలబ్రేషన్ కోసం యువత ఉవ్విళ్లూరుతోంది. కొత్త సంవత్సర వేడుకల పేరుతో యూత్ ఇప్పటి నుంచే చిల్ చేయడం ప్రారంభించింది. ఇదే సమయంలో ఈ ఏడాదిలో భారీ అంచనాలతో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఫెయిలైన సీక్వెల్ సినిమాల గురించి విశ్లేషిస్తే....ఈ ఏడాది బాలీవుడ్ అగ్ర హీరోలు అక్షయ్ కుమార్, అజయ్ దేవగన్ కొన్ని సీక్వెల్ చిత్రాలతో అభిమానుల ముందుకు వచ్చినా తీవ్రంగా నిరాశపరిచారు. 2019లో వచ్చిన కేసరి చిత్రానికి సీక్వెల్ %-%కేసరి చాప్టర్ 2%-% ఈ సంవత్సరం విడుదలైంది. అక్షయ్ కుమార్ లాంటి పెద్ద స్టార్ నటించిన ఈ సినిమా 150 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కింది. కానీ ఇది కేవలం 145 కోట్లు మాత్రమే ఆర్జించింది. అక్షయ్ కుమార్ మల్టీ-స్టారర్ హౌస్‌ఫుల్ 5 కూడా ఈ సంవత్సరం విడుదలైనా, బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకోవడంలో విఫలమైంది. 240 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం 249 కోట్లు వసూళ్లు సాధించింది. ఇదే వరుసలో అక్షయ్ నటించిన మూడో సినిమా కూడా ద్వితీయార్థంలో వచ్చింది. ఫ్రాంచైజీలో మూడోది అయిన జాలీ ఎల్ఎల్బీ 3 ఇటీవల విడుదలైంది. అక్షయ్ కుమార్, అర్షద్ వార్సీ నటించిన ఈ సినిమా 120 కోట్ల బడ్జెట్ తో రూపొంది 166.06 కోట్లు వసూళ్లు చేసింది, కానీ ఆకట్టుకోలేకపోయింది.

హృతిక్ రోషన్ -జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్ లో అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన %-%వార్ 2%-% పెద్ద ఫ్లాప్. 450 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రం 351 కోట్లు వసూలు చేసింది. ఈ చిత్రం 2019 హిట్ మూవీ వార్ కి సీక్వెల్. ఈ ఫలితం తీవ్రంగా నిరాశపరిచింది.అజయ్ దేవగన్- మృణాల్ ఠాకూర్‌ల %-%సన్ ఆఫ్ సర్దార్ 2%-% బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. 150 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం కేవలం 61కోట్లు వసూళ్లు చేసింది. ఇది 2012 చిత్రం సన్ ఆఫ్ సర్దార్‌కు సీక్వెల్.అజయ్ దేవగన్ - రకుల్ ప్రీత్ సింగ్ నటించిన %-%దే దే ప్యార్ దే 2%-% కూడా ఈ ఏడాది చివరిలో విడుదలైంది. 2019 చిత్రానికి సీక్వెల్ గా రూపొందిన ఈ సినిమా 150 కోట్ల బడ్జెట్‌తో రూపొంది 98.85 కోట్లు మాత్రమే వసూలు చేసింది.టైగర్ ష్రాఫ్ , సంజయ్ దత్ ల %-%బాఘి 4%-% అనూహ్యంగా పరాజయం పాలైంది. 80 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమా 67 కోట్లు వసూళ్లు చేసింది. ఆదిత్యరాయ్ కపూర్-సారా అలీ ఖాన్‌ల మల్టీస్టారర్ చిత్రం - మెట్రో ఇన్ డినో% - పెద్దగా రాణించలేదు. 47 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం రూ.69 కోట్లు వసూళ్లు సాధించింది. ఇది 2007 చిత్రం లైఫ్ ఇన్ ఎ మెట్రోకు సీక్వెల్. సిద్ధాంత్ చతుర్వేది- త్రిప్తి దిమ్రీల %-%ధడక్ 2%-% కూడా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. 60 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం 29 కోట్లు మాత్రమే వసూళ్లు చేసింది. ఇది 2018 చిత్రం ధడక్‌కు సీక్వెల్.



తారా సుతారియా గోల్డెన్ అవర్ గ్లామర్‌లో అబ్బురపరిచింది

# సౌత్ కు దొరికిన కొత్త అందం



టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కొత్త ముఖాలు వస్తుంటాయి, కానీ అందులో నిలదొక్కుకునే వారు చాలా తక్కువ. కేవలం గ్లామర్ ఉంటే సరిపోదు, దానికి తగ్గ నటన కూడా తోడవ్వాలి. ఇప్పుడు ఇండస్ట్రీలో సరిగ్గా ఇదే పాయింట్ మీద ఒక పేరు గట్టిగా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు, భాగ్యశ్రీ బోర్సే. తక్కువ టైమ్ లోనే తనకంటూ ఒక స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంటూ దూసుకుపోతోంది.రీసెంట్ గా వచ్చిన 'కాంత', 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలు ఆమె కెరీర్ గ్రాఫ్ ను ఒక్కసారిగా మార్చేశాయి. సాధారణంగా ముంబై నుంచి వచ్చిన హీరోయిన్లకు మన నేటివిటీ పట్టుకోవడం కష్టం. కానీ భాగ్యశ్రీ మాత్రం పక్కా తెలుగు పల్లెటూరి అమ్మాయిలా కనిపించడం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. గ్లామర్ డాల్ గా మాత్రమే కాకుండా, ఎమోషనల్ సీన్స్ లోనూ ఆమె పండించిన హావభావాలు చూసి జనాలు ఫిదా అవుతున్నారు.కొత్తగా వచ్చిన వారికి స్టార్ హీరోల పక్కన నటించడం అంటే కొంచెం భయంగానే ఉంటుంది. పైగా రవితేజ, దుల్కర్ సల్మాన్, రామ్ పోతినేని లాంటి ఎనర్జిటిక్ స్టార్స్ పక్కన స్క్రీన్ షేర్ చేసుకోవడం అంత ఈజీ కాదు. కానీ భాగ్యశ్రీ మాత్రం వారి ఎనర్జీకి ఏమాత్రం తగ్గకుండా చాలా కాన్ఫిడెంట్ గా నటించింది. సీనియర్ హీరోల ప్రజెన్స్ ఉన్నా, తన పాత్ర వరకు న్యాయం చేస్తూ ప్రత్యేకంగా కనిపించడం ఆమెలోని ప్రతిభకు నిదర్శనం.తెలుగు తెరకు అందం, అభినయం కలబోసిన హీరోయిన్ల అవసరం ఎప్పుడూ ఉంది. గతంలో శ్రీదేవి, సౌందర్య, అనుష్క, సమంత లాంటి వారు ఆ స్థాయిని సెట్ చేశారు. ఈ మధ్య కాలంలో ఆ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు భాగ్యశ్రీ ఎంచుకుంటున్న పాత్రలు,ద

ఆమె నటన చూస్తుంటే.. భవిష్యత్తులో ఆ లోటును భర్తీ చేసే సత్తా ఆమెకు ఉందనిపిస్తోంది. కేవలం పాటల కోసమే కాకుండా, పర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలే ఆమెను వెతుక్కుంటూ వస్తున్నాయి.సోషల్ మీడియాలో కూడా ఇప్పుడు ఈ బ్యూటీకి ఫాలోయింగ్ పెరిగింది. గత రెండు సినిమాల్లో ఆమె నటన చూసిన నెటిజన్లు, సౌత్ సినిమాకు దొరికిన కొత్త ఫేస్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆమె వీడియోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, ఆడియెన్స్ ఆమెను ఎంతగా ఓన్ చేసుకున్నారో అర్థమవుతుంది.కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి గుర్తింపు రావడం నిజంగా గ్రేట్. అయితే దీన్ని నిలబెట్టుకోవడంలోనే అసలైన సవాలు ఉంటుంది. ప్రస్తుతం ఆమె కథలను ఎంచుకుంటున్న విధానం చూస్తుంటే, లాంగ్ రన్ లో ఒక మంచి ఆర్టిస్ట్ గా మారుతుందనే నమ్మకం కలుగుతోంది. గ్లామర్, పర్ఫార్మెన్స్ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్తే, రాబోయే రోజుల్లో టాలీవుడ్ లో భాగ్యశ్రీ హవా నడవడం ఖాయం.